# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 169 | మంగళవారం 17-06-2025 | పేజీలు : 12 | వెల-3


## సోనియాగాంధీ హెల్త్ బులెటిన్ విడుదల



**ఉదర సంబంధిత సమస్యతో ఆసుపత్రిలో చేరిన సోనియాగాంధీ**

**సోనియా ఆరోగ్యం నిలకడగా ఉందన్న వైద్యులు**

**వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నట్టు వెల్లడి**

కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ (78) అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని ఆసుపత్రి వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి. నిన్న రాత్రి సోనియాగాంధీకి అస్వస్థతగా అనిపించడంతో, ఆమె వ్యక్తిగత సిబ్బంది వెంటనే స్పందించి ఢిల్లీలోని సర్ గంగారామ్

## రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త!



2లో

రేపటి నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ

మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి

సంక్షేమ పథకాలపై ప్రచారం చేయాలని మంత్రులకు సూచన

## ఐసీసీ వరల్డ్ కప్ మ్యాచ్ లకు వైజాగ్ ఆతిథ్యమిస్తోందని గర్వంగా ప్రకటిస్తున్నాం







- పంచాయతీ ఎన్నికలపై మంత్రి పొంగులేటి ప్రకటన
- గ్రామాల్లో వేడెక్కుతున్న రాజకీయ వాతావరణ
- రిజర్వేషన్లపై ఆశావహుల చూపు

2లో

## సీఎం చంద్రబాబు హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్యలు





## ఆరోగ్యాంధ్రే లక్ష్యం

ప్రధాని సమక్షంలో విశాఖ యోగా డిక్లరేషన్

21న బీచ్ రోడ్డులో 5 లక్షల మందితో యోగాంధ్ర: సీఎం చంద్రబాబు

అంతర్జాతీయ యోగా దినోత్సవానికి 11 ఏళ్లు

విశాఖలో కార్యక్రమం చేపట్టాలని మోదీ అడిగారు

దీంతో చరిత్రలో నిలిచేలా కార్యక్రమానికి శ్రీకారం

లక్ష ప్రాంతాల్లో నిర్వహణ.. లక్ష్యం 2 కోట్ల మంది

22 అంశాల్లో గిన్నిస్ రికార్డుకు యత్నం

20న మాక్ ఈవెంట్.. లోపాలుంటే సరిచేస్తాం

21న ఉద్యోగులు, విద్యార్థులకు సెలవు

రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి

గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి చిత్తూరులో పైలట్ ప్రాజెక్టు

ఆ తర్వాత రాష్ట్రమంతా అమలు: సీఎం

విశాఖలో యోగా వేడుకల ఏర్పాట్లపై సమీక్ష

2లో

రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మారుస్తున్నామని, అందులో భాగంగా 21న విశాఖలో 'యోగాంధ్ర'ను భారీ ఎత్తున నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. 'అంతర్జాతీయ యోగా దినోత్సవం' సందరరేగా ఆ రోజు ప్రధాని మోదీ సమక్షంలో నిర్వహించే ఈ కార్యక్రమ సన్నాహాలను సమీక్షించేందుకు సోమవారం చంద్రబాబు విశాఖ వచ్చారు. క్షేత్ర స్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు. ఆర్కే బీచ్‌రోడ్డు, ఆంధ్ర విశ్వవిద్యాలయం మైదానాలను సందర్శించారు. అనంతరం నోవాటెల్ హోటల్‌లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులతో



# తోక కట్ చేస్తా

అధికారంలో ఉన్నప్పుడు రౌడీయిజం చేశారు.. ఇప్పుడూ చేస్తానంటే కుదరదు

ఇక్కడున్నది సీబీఎన్ అని గుర్తుంచుకోండి.. జగన్‌కు ముఖ్యమంత్రి హెచ్చరిక

పరామర్శలు చేసుకోండి.. పోలీసులపై నోరుపారేసుకోవడం సరికాదు

నోరు మూయించే సత్తా టీడీపీకి ఉంది.. వ్యవస్థలు నాశనం.. ఆర్థికం ఛిన్నాభిన్నం

2లో

విశాఖ సహజసిద్ధ నగరం.. ముంబైకి దీటుగా అభివృద్ధి చేస్తా: చంద్రబాబు

'గంజాయి, డ్రగ్స్ బ్యాచ్‌కు వత్తాసు పలుకుతూ రాజకీయం చేస్తే సీరియస్‌గా ఉంటుంది. మంచిగా ఉంటే ఏమైనా సమాధానం చెబుతా. దారితప్పి పులివెందుల మార్క్ రాజకీయం చేయాలని చూస్తే తోక కట్ చేస్తా. లా అండ్ ఆర్డర్ చేతుల్లోకి తీసుకుంటే సీరియస్‌గా ఉంటుంది. ఎవ్వరినీ వదిలిపెట్టను'...అని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. జగన్ తెనాలి వెళ్లి రౌడీ, గంజాయి బ్యాచ్‌కు వత్తాసు పలుకుతూ రాజకీయం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖలోని వీ కన్వెన్షన్ హాల్‌లో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాకు చెందిన టీడీపీ కార్యకర్తలతో సోమవారం సాయంత్రం సమావేశమయ్యారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎంతోమందితో రాజకీయంగా పోరాటం చేశానన్నారు. కానీ, ప్రస్తుతం రాజకీయ ముసుగులో ఉన్న నేరస్థులతో పోరాటం చేయాల్సి వస్తోందన్నారు. అటువంటివారి రాజకీయ ముసుగు తొలగించాలని, నేరస్థులను నేరస్థులుగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. తానెక్కడా రాజీపడనన్నారు. తనకెవరిపైనా కక్ష లేదంటూ.. రాష్ట్రంపై ప్రేమ, పేదలపై అభిమానం మాత్రమే ఉన్నాయన్నారు. తప్పు చేసినవారు ఎవరైనా శిక్షార్హులేనని.. ఎప్పుడైనా తప్పకుండా శిక్ష అనుభవిస్తారని తెలిపారు. జగన్ పొగాకు రైతులను పరామర్శించేందుకు పొదిలి వెళ్లి.. ఎదురొస్తే తొక్కేస్తామంటూ ప్లకార్డులు ప్రదర్శించారని, మీకు ఎదురు ఎవరొస్తున్నారని చంద్రబాబు నిలదీశారు. 'పరామర్శలు చేసుకోండి. ఆ పేరుతో రౌడీయిజం, రుబాబు చేస్తామంటే కుదరదు. పోలీసులపై దాడి చేయడం, ఇష్టానుసారంగా నోరుపారేసుకోవడం సరికాదు. నోరు మూయించే సత్తా టీడీపీకి ఉంది' అని స్పష్టంచేశారు. ఇంకా ఏమన్నారంటే..

**వ్యవస్థలన్నీ విధ్వంసం..** కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయింది. నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నేను గతంలో ఎన్నడూ చూడని పరిస్థితులు చూస్తున్నా. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా విధ్వంసానికి గురైంది. అన్ని వ్యవస్థలనూ నాశనం చేసేశారు. విశాఖతోపాటు అనేక ప్రాంతాల్లోని తహశీల్దార్ కార్యాలయాలు, కలెక్టర్ ఆఫీసులు, ఆస్పత్రులు, ఐటీఐలు.. ఇలా కనిపించిన ప్రభుత్వ ఆస్తులన్నింటినీ తాకట్టు పెట్టేసి అప్పులు చేసేశారు. మద్యపానం నిషేధిస్తామని చెప్పి.. వచ్చే 25 ఏళ్లకు మద్యంపై వచ్చే ఆదాయాన్ని తాకట్టు పెట్టేశారు.

**అమరావతికి అభ్యంతరం లేదని..** రాజధానిగా అమరావతి ఎంపికపై అభ్యంతరం లేదని చెప్పిన వ్యక్తి మూడు ముక్కలాటతో రాష్ట్రాన్ని నాశనం చేశారు. రాజకీయాల్లో ఉన్న ఏ వ్యక్తి కూడా ఇటువంటి పనులకు పాల్పడరు. శ్మశానమని, అవసరం లేదని, కేసులు పెట్టి నాశనం చేసే ప్రయత్నం చేశారు. మూడు ముక్కలాట ఆడిన వ్యక్తికి విశాఖ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారు. విశాఖ సహజసిద్ధమైన నగరం. రాష్ట్రంలో అత్యధిక తలసరి ఆదాయం కలిగిన నగరం. రానున్న రోజుల్లో ముంబైకి దీటుగా అభివృద్ధి చేస్తా. విశాఖ అంటే నాకెంతో ఇష్టం. ఇక్కడి ప్రజలు మంచి వాళ్లు. అన్ని వేళల్లో టీడీపీకి అండగా నిలిచారు. విశాఖ కేంద్రంగా ఉత్తరాంధ్ర అభివృద్ధికి నీతి ఆయోగ్ ప్రత్యేక ప్రణాళికను రూపొందించింది.

# ఆరోగ్యాంధ్రే లక్ష్యం

ఈ వేడుక గిన్నీస్ రికార్డులకు ఎక్కేలా, చరిత్రలో నిలిచిపోయే అతి పెద్ద ఈవెంట్‌గా నిర్వహిస్తున్నామని తెలిపారు. మొత్తం 22 అంశాల్లో రికార్డులు నెలకొల్పాలని ప్రయత్నిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ పూర్తి ఆరోగ్యవంతులుగా ఉండాలనేదే లక్ష్యమని చెప్పారు. 'దేశంలో మొత్తం లక్ష ప్రాంతాల్లో యోగా డే నిర్వహించాలని ప్రధాని చెప్పగా.. ఒక్క మన రాష్ట్రంలోనే లక్ష ప్రాంతాల్లో జరుపుతున్నాం. విశాఖపట్నం నుంచి భోగాపురం వరకు అందమైన బీచ్ ఉంది. ఈ రోడ్డులో ఐదు లక్షల మందితో యోగా డే నిర్వహిస్తున్నాం. ఇందులో నెల రోజులు యోగా ప్రాక్టీస్ చేసినవారు 3.26 లక్షల మంది ఉన్నారు. వారికి యోగా మ్యాట్లు ఇస్తున్నాం. బీచ్ రోడ్డులో మొత్తం 326 కంపార్టుమెంట్లు పెట్టి, ఒక్కో దాంట్లో వెయ్యి మందితో యోగాసనాలు వేయిస్తాం. అందరికీ క్యూఆర్ కోడ్‌తో సీటింగ్ కేటాయిస్తారు. ప్రతి వంద మందికి ఒక టాయిలెట్, ప్రతి కంపార్ట్‌మెంట్‌కు ఒక వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నాం. మొత్తం 5 లక్షల మందికీ యోగాంధ్ర టీ షర్టులు అందిస్తాం. తూర్పు నౌకాదళం 11 యుద్ధ నౌకలపై యోగా దినోత్సవం నిర్వహిస్తుంది. పాడేరులో శిక్షణ పొందిన 25 వేల మంది గిరిజన విద్యార్థులు విశాఖపట్నం వచ్చి ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో యోగాసనాలు వేస్తారు. ఇది కూడా ఒక రికార్డు కానుంది. తొమ్మిదో తరగతి నుంచి ప్రతి విద్యార్థి యోగా నేర్చుకుని, నిత్యజీవితంలో భాగం చేసుకోవాలి. దీనికి కుల, మత, ప్రాంతీయ, లింగ భేదాలు లేవని ప్రతి ఒక్కరూ చేయవచ్చు. యోగాతో అనారోగ్యాన్ని నివారించవచ్చు. రాష్ట్రంలో మొత్తం రెండు కోట్లతో మందితో యోగా చేయాలని భావించగా.. ఇప్పటికే 2.17 కోట్ల మంది రిజిస్టర్ చేసుకున్నారు. మూడు రోజులు యోగా చేసిన 25 లక్ష మందికి ప్రభుత్వం తరపున సర్టిఫికెట్లు ఇస్తాం. 21వ తేదీన వర్షం కారణంగా బీచ్ రోడ్డులో కార్యక్రమం నిర్వహించలేని పరిస్థితి వస్తే ప్లాన్-బీ కింద ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో ఏర్పాట్లు చేశాం. వర్షం పడకపోతే రెండు వేదికలపైనా కార్యక్రమం జరుగుతుంది. 106 పర్యాటక ప్రాంతాల్లో పది వేల మంది ఈ కార్యక్రమం నిర్వహించడానికి ముందుకొచ్చారు' అని వివరించారు.

**పద్ధతి పాటించండి: సీఎం** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందరరేగా ఆర్‌కే బీచ్‌లో నిర్వహించే కార్యక్రమానికి పార్టీ నేతలు గుంపులుగా రావద్దని, ప్రధాని నరేంద్రమోదీ ద ృష్టిలో పడాలని ప్రత్యేక ఆసక్తి చూపవద్దని నాయకులు, అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. కార్యక్రమాన్ని పద్ధతి ప్రకారం గిన్నీస్ బుక్ రికార్డు కోసం నిర్వహిస్తున్నామన్నా రు. దీనిలో అంతా యోగా ప్రాక్టీస్ చేసేవారు ఉంటారని స్పష్టంచేశారు. వారిని పక్కనపెట్టి నాయకులు, ఇతరులు వేదిక వద్దకు రావద్దని, అధికారులు సూచించిన విధంగా నడుచుకోవాలని చెప్పారు. ప్రధానికి ఇచ్చిన మాట ప్రకారం ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఈ సందరరేగా 1987లో నిర్వహించిన మహానాడును గుర్తు చేసుకున్నారు. అందరికీ పసుపు చొక్కాలు వేసుకొని రమ్మన్నామని, అలా రాని వారి చొక్కాలను పసుపు నీళ్ల డ్రమ్ములో ముంచి ఇచ్చామన్నారు.

**యోగా డిక్లరేషన్..** ముఖ్యమంత్రిగా తాను ఇప్పటివరకు చేసిన కార్యక్రమాలన్నింటిలో ఇదే పెద్దదని, చరిత్రలో నిలిచిపోయేలా చేస్తున్నామని చంద్రబాబు చెప్పారు. ఆ రోజు కార్యక్రమం పూర్తయ్యాక ప్రధానితో కలిసి 'విశాఖ యోగా డిక్లరేషన్' ప్రకటిస్తామన్నారు. 'యోగాతో అనారోగ్యం తగ్గించుకోవచ్చు. ఇప్పుడు ఏదైనా వ్యాధి వస్తే మందులు తీసుకుంటున్నాం. అవన్నీ రసాయనాలు. అదే యోగా చేస్తే మందుల అవసరం ఉండదు. దీనివల్ల రూ.వేల కోట్ల ప్రజాధనం ఆదా అవుతుంది. అందుకే ప్రతి ఒక్కరూ ఆరోగ్యానికి కొంత సమయం కేటాయించి యోగా చేయాలి. 21వ తేదీన బీచ్ రోడ్డుకు రాలేని వారు ఇళ్లల్లోనే యోగా చేయండి. త్వరలో రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా టెక్నాలజీ ఉపయోగించుకుని ప్రతి ఒక్కరికీ 'డిజిటల్ హెల్త్ రికార్డులు' ఇస్తాం. 20వ తేదీన విశాఖలో మాక్ ఈవెంట్ నిర్వహించి లోపాలుంటే సరిదిద్దుతాం. 21వ తేదీన ఉద్యోగులు, విద్యార్థులకు సెలవు' అని తెలిపారు.

**వారికి ఇబ్బందులు రాకూడదు** ఆర్కే బీచ్ వేదికగా భీమిలి వరకూ జరిగే యోగా వేడుకల్లో ఐదు లక్షల మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ముఖ్యంత్రికి వివరించారు. యోగా డేకు హాజరవుతున్న వారిని సమన్వయం చేసే బాధ్యతలు 607 సచివాలయాల సిబ్బందికి అప్పగించామన్నారు. ఉత్సవాల్లో పాల్గొనడానికి రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఇబ్బందుల్లేకుండా చూడాలని కలెక్టర్‌ను, ఇతర అధికారులను సీఎం ఆదేశించారు. యోగా డేలో పాల్గొనే వారితో మాక్ యోగా నిర్వహించాలని సూచించారు. ఆ సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా, సామాన్య ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రధాని సహా ప్రముఖులు పాల్గొంటున్న నేపథ్యంలో భద్రతాపరంగా చేసిన ఏర్పాట్లను పోలీసు అదికారులు సీఎంకు వివరించారు. వాహనాల పార్కింగ్‌కు చేసిన ఏర్పాట్లను ఆయన అడిగి తెలుసుకున్నారు. సీఎం వెంట మంత్రి పి. నారాయణ, ఎంపీ ఎం. శ్రీభరత్, యోగాంధ్ర-2025 నోడల్ అధికారి ఎంటీ క ృష?బాబుతోపాటు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# తోక కట్ చేస్తా

ఎకనామిక్ హబ్‌గా తీర్చిదిద్దుతాం. ఈ క్రమంలోనే భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు పరుగులు పెట్టిస్తున్నాం. సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ కూడా ఏర్పాటు కాబోతోంది. దీనివల్ల విమానాల సంఖ్య పెరగడంతోపాటు మన పిల్లలే అందులో పని చేసే పరిస్థితి వస్తుంది. రాష్ట్రం నుంచి ఎన్‌డీఏ ప్రభుత్వానికి ఆశించిన స్థాయిలో సీట్లను ఇవ్వడం వల్ల ఢిల్లీలో పరపతి పెరిగింది. దీనివల్ల అనేక సమస్యలను పరిష్కరించుకోగలుగుతున్నాం.

**రాజకీయ భూతంపై ఆందోళన** రాష్ట్రానికి రూ.9.5 లక్షల కోట్లు పెట్టుబడులు వస్తున్నాయి. పెట్టుబడుల కోసం ఎక్కడకు వెళ్లినా.. మీరున్నారు కాబట్టి వస్తాం.. కానీ రాష్ట్రంలో ఒక భూతం ఉంది. మళ్లీ వస్తే పరిస్థితేంటని ప్రశ్నిస్తున్నారు. ఆ భూతాన్ని రాజకీయంగా శాశ్వతంగా భూస్థాపితం చేశానని.. భయపడాల్సిన అవసరం లేదని చెబుతున్నాను. రాజకీయం అంటే తమాషా కాదు. మోసాలు, నేరాలు చేసి ఎదుటి వాళ్లపై వేయకూడదు. బాబాయిని లేపేసి సాక్షి పేపర్, టీవీలో గుండెపోటు అని ట్రోలింగ్ వేశారు. నేను కూడా నమ్మేశా. అయితే ఆరోజు నేను కరెక్ట్‌గా వ్యవహరించి ఉంటే ఓడిపోయే వాళ్లం కాదు. సాక్షిలో నారాసుర పేరుతో కథనాలు వండి వార్చారు. కోడి కత్తి డ్రామాలు ఆడాడు.

**సూపర్ సిక్స్‌పై జనంలోకి వెళ్లాలి..** ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నాం. ఈ విషయాన్ని ప్రజలకు కార్యకర్తలు తెలియజేయాలి. స్కూళ్లు తెరిచే నాటికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తామని చెప్పాం. చెప్పినట్లుగానే ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ డబ్బులు జమచేశాం. రైతుల కోసం మూడు విడతల్లో అన్నదాతా సుఖీభవ కింద సాయం అందిస్తాం. ప్రతినెలా 1న పెన్షన్లు అందిస్తున్నాం. డీఎస్సీపై తొలి సంతకం పెట్టి 16 వేలకుపైగా పోస్టులను భర్తీ చేస్తున్నాం. దీపం పథకం కింద ఉచిత సిలిండర్లు అందిస్తున్నాం. టైట్లింగ్ యాక్ట్ తోపాటు కబ్జాలు, సెటిల్‌మెంట్లకు చెక్ పెట్టాం. %రి

**రిపోర్టు బాగా లేకుంటే పక్కకే**

**ఎమ్మెల్యేలకు బాబు వార్నింగ్** ప్రజలకు మేలు చేస్తూ 2029 విజయానికి రూట్ మ్యాప్ క్లియర్ చేద్దాం. ఎమ్మెల్యేల పనితీరుపై మొన్న సర్వే చేయించా. ప్రజల్లో రిపోర్టు బాగుంటే జిందాబాద్. లేదంటే నమస్కారం పెట్టి పక్కనపెట్టేస్తా. కార్యకర్తే అధినేత.. దీనిని సాధ్యం చేయడానికి ఎమ్మెల్యేలు పనిచేయాలి. కార్యకర్తల నుంచీ నివేదిక తెప్పించుకుంటా. వాళ్ల మద్దతు లేకపోతే పక్కనపెడతా. మనకు దేశంలో ఏ పార్టీకీ లేనంత సంస్థాగత బలముంది. కోటి సభ్యత్వం ఉంది. 60 ఓట్లు, 20 కుటుంబాలకు ఇద్దరు మనుషులను పెట్టుకున్నాం. కొత్తగా బూత్, యూనిట్, క్లస్టర్ కమిటీలు వేసుకుంటున్నాం. ఇప్పటికే కార్యకర్తలకు పదవులు ఇచ్చాం. ఇంకా ఇస్తాం. రోజులో సగం ప్రజల కోసం, మిగిలిన సగం పార్టీ కార్యకర్తల కోసం పని చేస్తున్నా. గడచిన ఎన్నికల్లో పార్టీ అదుతే విజయాన్ని నమోదు చేయడానికి వారు ఎంతగానో క ృషిచేశారు. వారికి అండగా ఉంటాం.

# రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త!

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు శుభవార్తను అందించింది. రేపటి నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను జమ చేయనుంది. ఈ రోజు జరిగిన మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మేరకు నిర?యం తీసుకున్నారు. ఈ సందరరేగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సంక్షేమ పథకాలపై విస్త ృతంగా ప్రచారం చేయాలని మంత్రులకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల గురించి కూడా ముఖ్యమంత్రి చర్చించారు. జిల్లా నేతలతో ఇన్‌ఛార్జ్ మంత్రులు సమన్వయం చేసుకోవాలని ఆయన ఆదేశించారు.

**వైద్య కళాశాలలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు** రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో సమర్థవంతంగా పనిచేసేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న 34 వైద్య కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ఆయన ప్రత్యేక ద ృష్టి సారించారు. ఇటీవల రాష్ట్రంలోని 26 వైద్య కళాశాలల్లో ఉన్న సౌకర్యాలపై జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) అసంత ృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ఈ సమీక్ష నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రంలోని పలు మెడికల్ కళాశాలల్లో సదుపాయాల కొరత ఉందని గుర్తించిన జాతీయ వైద్య మండలి, ఈ విషయంపై వివరణ ఇచ్చేందుకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కార్యదర్శి, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ)లను ఈ నెల 18న ఢిల్లీకి రావాలని ఆదేశించింది. సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్స్ కూడా వర్చువల్ విధానంలో ఈ సమావేశంలో పాల్గొనాలని స్పష్టం చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. కళాశాలల్లో క్షేత్రస్థాయిలో పరిస్థితిని అంచనా వేసి, నివేదిక సమర్పించడానికి అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ఆయా కళాశాలల్లో అవసరమైన అన్ని వసతులను రాబోయే మూడేళ్లలో సమకూర్చాలని సీఎం స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, అనుమతుల వివరాలను తనకు అందజేస్తే, కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాతో మాట్లాడి వాటిని త్వరితగతిన మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటానని రేవంత్ రెడ్డి అధికారులకు తెలిపారు. ఈ సందరరేగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ భాషను ఒక ఆప్షనల్ సబ్జెక్టుగా నేర్పించాలి. జపాన్‌లో మన నర్సింగ్ సిబ్బందికి మంచి డిమాండ్ ఉంది, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని సూచించారు. వైద్య, విద్య శాఖలకు సంబంధించిన అంశాలపై ప్రతి నెలా మూడో వారంలో తప్పనిసరిగా సమీక్షా సమావేశం నిర్వహించాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

# పల్లెపోరులో కదలిక

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలతో గ్రామాల్లో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ఈ నెలాఖరులోపు ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందని మొదటగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, ఆ తర్వాత గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రి ప్రకటించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశానుసారం ప్రభుత్వ యంత్రాంగం మండల, జిల్లా పరిషత్‌లతో పాటు గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబందించిన ఏర్పాట్లు పూర్తి చేసింది. గ్రామాలు, వార్డులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీల వారీగా ఓటర్ల జాబితాలను సిద్ధం చేసింది. పంచాయతీ ఎన్నికలకైతే బ్యాలెట్ పేపర్ల ముద్రణను సైతం పూర్తి చేశారు. సోమవారం నిర్వహించే మంత్రుల సమావేశంలో రిజర్వేషన్లు, తదితర విషయాలపై మరింత స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయని సమాచారం. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈ నెల ఆఖరు వరకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని ప్రకటించడంతో ఆశావహుల్లో కదలిక తీసుకువచ్చింది. దీంతో పోటీచేయడానికి అనుగుణంగా తమ మద్దతుదారులతో సమాలోచనలకు తెర తీయడంతో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది.

**- కొనసాగుతున్న ప్రత్యేక అధికారుల పాలన** అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నూనత పంచాయతీరాజ్ చట్టం 2018 అమల్లోకి తీసుకువచ్చి 2019లో సర్పంచ్ ఎన్నికలను నిర్వహించింది. జనవరి 1న ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్ వెలువడింది. జనవరి 21, 25, 30 తేదీల్లో మూడు విడతల్లో పార్టీ రహితంగా ఎన్నికలు నిర్వహించారు. ఫిబ్రవరి 1న సర్పంచ్‌లు, వార్డు సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. 2024 ఫిబ్రవరి 1వ తేదీతో పదవీకాలం ముగియడంతో జిల్లాలోని 335 పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొసాగుతోంది. 2018 ఆగస్టులో రాష్ట్రంలో తొలిసారిగా గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన వచ్చింది. 2019 జనవరి వరకు ఆరు నెలల పాటు కొసాగింది. ఆ తర్వాత రాష్ట్రంలో ప్రత్యేక పాలన రావడం ఇది రెండోసారి.

**- సందిగ్ధం వీడితేనే...** రాష్ట్రంలో సర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, జడ్పీటీసీ సభ్యుల రిజర్వేషన్లపై ఇంకా స్పష్టత రాలేదు. ఆసెంబ్లీలో పంచాయతీ చట్ట సవరణ బిల్లును ఆమోదించినప్పటికీ కేంద్రప్రభుత్వం నిర?యాన్ని వెల్లడించలేదు. ఇప్పటి వరకున్న రిజర్వేషన్లు రెండోసారి వర్తిస్తాయా..? లేదా అనే విషయమై స్పష్టత రాలేదు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు. ఈ నిబంధనలకు లోబడి 2019లో సర్పంచ్ ఎన్నికలను నిర్వహించారు. ఒకవేళ చట్టంలో మార్పులు చేస్తే జనాభా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీ, బీసీ జనరల్ సామాజికవర్గాలకు రిజర్వేషన్లు కేటాయించే అవకాశ ముంది. జిల్లాలో 15 జడ్పీటీసీలు, 15 ఎంపీపీలు, 123 ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు. గత ఏడాది జులై 4న పదవీకాలం ముగిసింది. వీటికి కూడా సర్పంచ్‌లకు మాదిరిగానే రెండు పర్యాయాలు రిజర్వేషన్ అమల్లో ఉంది. ఈనేపథ్యంలో ఆశావహులు ఇప్పటినుంచే తమ ప్రయత్నాలు ప్రారంభించారు.

**- మాస్టర్ ట్రైనీలకు శిక్షణ పూర్తి** స్థానిక సంస్థల పోరుకు ఎన్నికల సంఘం ఎప్పుడు నోటిఫికేషన్ ఇచ్చినా విజయవంతంగా నిర్వహిచేందకు జిల్లా అధికార యంత్రాంగం సర్వసన్నద్ధమైంది. ఓటరు జాబితా తయారీ, పోలింగ్ కేంద్రాల గుర్తింపుతో పాటు బ్యాలెట్ పేపర్లు, బాక్స్‌లను ఇప్పటికే సిద్ధం చేసింది. ఎన్నికల నిర్వహణలో ముఖ్యపాత్ర పోషించే సిబ్బందికి తరీ్దదు ఇచ్చే మాస్టర్ ట్రైనీలకు శిక్షణ తరగతులు పూర్తయ్యాయి. ఎన్నికల ప్రకటన వెలువడిన వెంటనే సిబ్బందిని ఎంపిక చేయటం, వారికి శిక్షణ ఇవ్వటం వంటి అంశాలపై అధికారులు ద ృష్టి సారించనున్నారు.

**- నాయకుల ప్రతివ్యూహాలు**

స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిస్తామనే మంత్రి ప్రకటనతో రాజకీయ నాయకులు ఎన్నికలకు సమాయత్తమవుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని అయా రాజకీయ పార్టీల నాయకులు వ్యూహాలు రచిస్తున్నారు. కుమరంభీం జిల్లాలో అధికార పార్టీకి ఎమ్మెల్యేలు లేకపోవడంతో స్థానిక ఎన్నికల్లో ఎలాగైనా తమ సత్తా చాటాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. సిర్పూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బీజేపీ అభ్యర్థి ఉండగా, ఆసిఫాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రాతినిథ్యం వహిస్తున్నారు. దీంతో జిల్లాలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ఎన్నికలను ఎలా ఎదుర్కోవాలనే అంశంపై సమాలోచనలో పడ్డారు. ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా జూపల్లి క ృష?రావుకు బాధ్యతలు అప్పగించారు. ఆయన త్వరలో ఉమ్మడి జిల్లా నే తలతో సమావేశం నిర్వహించి స్థానికసంస్థల ఎన్నికలు ఎదుర్కొనేందుకు అవసరమైన వ్యూహాలను సిద్ధం చేయనున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్థానికసంస్థల ఎన్నికల బాధ్యతలు పూర్తిగా ఎమ్మెల్యేలతో పాటు నియోజకవర్గ ఇన్‌చార్జిలదే అని నిర్దేశించారు.

# సోనియాగాంధీ హెల్త్ బులెటిన్ విడుదల

ఆసుపత్రికి తరలించారు. కొంతకాలంగా ఆమె ఉదర సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే నిన్న రాత్రి 9 గంటల సమయంలో ఆమెను ఆసుపత్రిలోని సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగంలో చేర్పించినట్లు గంగారామ్ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ అజయ్ స్వరూప్ తెలిపారు. "సోనియాగాంధీ ఉదర సంబంధిత సమస్య కారణంగా నిన్న రాత్రి ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉంది. వైద్యుల బ ృందం ఆమె ఆరోగ్యాన్ని నిశితంగా పర్యవేక్షిస్తోంది" అని డాక్టర్ అజయ్ స్వరూప్ ఈరోజు విడుదల చేసిన హెల్త్ బులిటెన్‌లో పేర్కొన్నారు. వైద్యుల నిరంతర పర్యవేక్షణలో ఆమెకు అవసరమైన చికిత్స అందిస్తున్నట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.

# ఐసీసీ వరల్డ్ కప్ మ్యాచ్ లకు వైజాగ్ ఆతిథ్యమిస్తోందని గర్వంగా ప్రకటిస్తున్నాం:

**2025 ఐసీసీ మహిళల ప్రపంచకప్‌నకు ఆంధ్రప్రదేశ్ ఆతిథ్యం**

**విశాఖపట్నంలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో మ్యాచ్‌ల నిర్వహణ**

**రాష్ట్ర క్రికెట్ ప్రస్థానంలో ఇది ఒక మైలురాయిగా అభివర్ణన**

**యువత, ముఖ్యంగా బాలికలకు ఈ ఈవెంట్ గొప్ప సూర్తిదాయకం**

**ప్రపంచ క్రికెట్‌లో ఏపీ కేంద్ర స్థానంలో నిలవడం పట్ల మంత్రి లోకేశ్ హర్షం**

**భారత జట్టుకు మద్దతుగా**

## స్టేడియాలు నింపాలని పిలుపు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరో ప్రతిష'త్మక అంతర్జాతీయ క్రీడా కార్యక్రమానికి వేదిక కానుంది. భారత్ లో ఈ ఏడాది జరగనున్న ఐసీసీ మహిళల ప్రపంచకప్ క్రికెట్ పోటీలకు రాష్ట్రం ఆతిథ్యమివ్వనుందని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ సోమవారం ప్రకటించారు. ఈ అంతర్జాతీయ టోర్నమెంట్‌లోని కొన్ని మ్యాచ్‌లు విశాఖపట్నంలోని ప్రఖ్యాత ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో జరుగుతాయని ఆయన వెల్లడించారు. ఈ పరిణామం రాష్ట్ర క్రీడారంగ ప్రగతిలో ఒక కీలక ఘట్టమని, యావత్ రాష్ట్రానికి గర్వకారణమని ఆయన అభివరి?ంచారు. మంత్రి నారా లోకేశ్ ఈ విషయాన్ని తెలియజేస్తూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ మహిళా క్రికెటర్లను విశాఖలోని ప్రపంచ స్థాయి ప్రమాణాలు కలిగిన ఏసీఏ-వీడీసీఏ స్టేడియం స్వాగతించనుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ క్రికెట్ ప్రస్థానంలో ఇది ఒక చారిత్రాత్మక అధ్యాయమని, రాష్ట్రానికి దక్కిన గొప్ప గౌరవంగా దీనిని పరిగణిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. కేవలం ఒక క్రీడా కార్యక్రమంగా మాత్రమే కాకుండా, దేశవ్యాప్తంగా ఉన్న బాలికలు పెద్ద కలలు కనడానికి, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి, అడ్డంకులను అధిగమించడానికి ఈ ఈవెంట్ ఒక గొప్ప అవకాశాన్ని కల్పిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. యువజన సాధికారత, క్రీడల పట్ల తనకు ప్రగాఢమైన ఆసక్తి ఉందని గుర్తు చేస్తూ,

ప్రపంచ క్రికెట్ వేదికపై ఆంధ్రప్రదేశ్ కేంద్ర స్థానంలో నిలవడం పట్ల తాను అమితమైన సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నట్లు లోకేశ్ తెలిపారు. ఈ సందరరేగా క్రీడాభిమానులందరూ ఏకతాటిపైకి వచ్చి, స్టేడియాలను నింపి, భారత మహిళా జట్టుకు (ఉమెన్ ఇన్ బ్లూ) మద్దతు తెలిపి, విశాఖ సత్తాను ప్రపంచానికి చాటాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ అంతర్జాతీయ పోటీల నిర్వహణ ద్వారా రాష్ట్ర కీర్తి ప్రతిష'లు మరింత ఇనుమడిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు, క్రీడాకారులకు అన్ని విధాలా అండగా నిలుస్తుందని, భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ క్రీడా ఈవెంట్లను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు క ృషి చేస్తామని లోకేశ్ స్పష్టం చేశారు. ఈ మేరకు తన ట్వీట్ లో ఐసీసీ మహిళల వరల్డ్ కప్ లో విశాఖలో జరిగే మ్యాచ్ ల షెడ్యూల్ ను కూడా పంచుకున్నారు. ఈ వేదికపై మొత్తం 5 లీగ్ మ్యాచ్ లు జరగనుండగా... వాటిలో భారత్ ఆడే రెండు మ్యాచ్ లు ఉన్నాయి. అక్టోబరు 9న దక్షిణాఫ్రికా, అక్టోబరు 12న ఆస్ట్రేలియాతో టీమిండియా మహిళల జట్టు తలపడనుంది.


# సీఎం చంద్రబాబు హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్యలు..

పీయూష్ గోయల్ హెలికాప్టర్ ఎక్కిన తర్వాత సాంకేతిక లోపం రావడంతో క ృష?పట్నం పర్యటనను రద్దు చేసుకున్నారు. వీఐపీలు ప్రయాణించే హెలికాప్టర్‌లో తరుచూ సాంకేతిక సమస్యలు తలెత్తడంపై అధికారులు అలర్ట్ అయ్యారు. హెలికాప్టర్‌లో టెక్నికల్, సెక్యూరిటీ ప్రాబ్లమ్స్‌పై నివేదిక ఇవ్వాలని ఇంటెలిజెన్స్ చీఫ్‌ని ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశించారు. ఈ హెలికాప్టర్‌ని వినియోగించవచ్చా.. లేదా? అనే అంశంపై నివేదిక ఇవ్వాలని డీజీపీ కోరారు.

# జింకల కుటుంబంలో అతి పెద్దది సాంబార్

## -8 అడుగులు 3అంగుళాలు ఎత్తు.

**మంత్రాలయం జూన్16 (పల్లె వెలుగు ప్రతినిధి)** అడవులు మరియు అడవులలో నివసించే దక్షిణ మరియు ఆగ్నేయాసియాకు చెందినది, జింకలకుటుంబంలో అతిపెద్ద సభ్యులలో సాంబార్ ఒకటి. ఈ జింక 8 అడుగుల 3 అంగుళాలు లేదా 2.5 మీ. ఆకులు మరియు ఇతర వృక్షసంపద వాటి ఆహారాన్ని ఎక్కువగా తయారు చేస్తాయి. అవి ఏకాంత జంతువులు. ఆడపిల్లలతో, చిన్నపిల్లలతో కనిపిస్తాయి. వాటి ప్రధాన ప్రెడేటర్ పులి. ఒక పెద్ద సాంబార్ 5 రోజుల వరకు పులిని పోషించగలదు.



# సెప్టెంబరు కోటా తిరుమల శ్రీవారి సేవల టికెట్ల విడుదల తేదీలు ఇవే!

తిరుమల శ్రీవారి భక్తులకు ముఖ్యమైన సమాచారం. సెప్టెంబర్ నెలకు సంబంధించిన శ్రీవారి దర్శనం, ఆర్జిత సేవలు మరియు వసతి గదుల కోటా విడుదల తేదీలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) సోమవారం ప్రకటించింది. భక్తులు ఈ తేదీలను గమనించి, తదనుగుణంగా తమ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తితిదే సూచించింది. శ్రీవారి దర్శనం, ఆర్జిత సేవలు మరియు వసతికి సంబంధించిన టికెట్లను కేవలం టీటీడీ అధికారిక వెబ్‌సైట్ %ట్ట్రజూం:?//ఎవఙుర్ష్మఖుఎం.ఖజూ.ప్రశీజ.అఅ% ద్వారా మాత్రమే బుక్ చేసుకోవాలని, ఇతర అనధికారిక వెబ్‌సైట్లు లేదా మధ్యవర్తులను ఆశ్రయించవద్దని తిరుమల తిరుపతి దేవస్థానం భక్తులకు విజ్ఞప్తి చేసింది.

**వివరాల్లోకి వెళితే...ల్ల** శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లను జూన్ 18వ తేదీ ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనుంది. ఇ-సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం భక్తులు జూన్ 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఎలక్ట్రానిక్ డిప్‌లో టికెట్లు పొందిన భక్తులు, జూన్ 20 నుంచి జూన్ 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు నిర్దేశిత రుసుము చెల్లించి తమ టికెట్లను ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది. జూన్ 21వ తేదీ ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణ సేవా టికెట్లను విడుదల చేస్తారు. అదేరోజు, అంటే జూన్ 21న మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవలు, వాటికి సంబంధించిన దర్శన స్లాట్ల కోటా టికెట్లను భక్తులు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు. జూన్ 23వ తేదీన పలు ముఖ్యమైన టికెట్లను టీటీడీ విడుదల చేయనుంది. ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణ టోకెన్లు అందుబాటులోకి వస్తాయి. ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు ఆన్‌లైన్ కోటా టికెట్లను విడుదల చేయనున్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిన చంద్రబాబు నాయుడు





## రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన

## కర్నూలు మాజీ కెడిసిసి బ్యాంకు చైర్మన్ ఎస్వీ విజయ మనోహరి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఏడాది పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను చంద్రబాబు నాయుడు అమలు చేయకుండా మోసం చేశారని కర్నూలు నియోజకవర్గలో వెన్నుపోటు పుస్తకాన్ని ఆవిష్కరించారు. కర్నూలు నగరంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి నివాసంలో మాజీ కెడిసిసి బ్యాంకు చైర్మన్ ఎస్వీ విజయ మనోహరి ఆధ్వర్యంలో పుస్తకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని చంద్రబాబు ఏడాది పాలనలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులు హత్యలు జరిగాయని, ప్రజలకు ఏ సంక్షేమ పథకాలు అమలు చేయకుండా మోసం చేస్తున్నారని మాజీ కెడిసిసి బ్యాంకు చైర్మన్ ఎస్వీ విజయ మనోహరి మండిపడ్డారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించాల్సిన కూటమి ప్రభుత్వంలో మహిళలపై అనేక అత్యాచారాలు దాడులు పెరిగిపోతున్నాయని ఆమె విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రశ్నించిన జర్నలిస్టులు, సోషల్ మీడియా వ్యక్తులపై అక్రమ కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో మహిళలకు ఇచ్చిన సంక్షేమ పథకాలలో ఉచిత బస్సు ప్రయాణం,

శ్రీనిధి క్రింద 1500 రూపాయలను చంద్రబాబు ఎగ్గొట్టారని విమర్శించారు. కర్నూలు అసెంబ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తాము అండగా నిలబడి ప్రజల పక్షణ నిలబడి పోరాటం చేస్తామని ఎస్వీ విజయ మనోహరి గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ అనుబంధ విభాగం నాయకులు,మహిళా విభాగం నాయకురాలు, పాల్గొన్నారు

# మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జ్యోషి, ఎం.పి బస్తిపాటి నాగరాజు

## గ్రామ దేవత మంచాలమ్మ, రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన మంత్రి, ఎంపీ



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లా మంత్రాలయంలోని శ్రీ రాఘవేంద్ర స్వామి ఆలయాన్ని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జ్యోషి, కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజులు దర్శించుకున్నారు..దర్శనార్థం ఆలయానికి చేరుకున్న వారికి మఠం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు... ముందుగా గ్రామ దేవత మంచాలమ్మ ను దర్శిం చుకుని స్వామి వారి పాద పూజలో పాల్గొన్న మంత్రి, ఎం.పి ..అనంతరం రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు.. అంతకు ముందు పదనాభ అతిధిగృహంలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జ్యోషిని ఎంపీ నాగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు..



# అందరికీ అందేలా పథకాలు ఎమ్మెల్యే బుడ్డా



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 16 :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు అందించే పథకాలు అందరికీ చెందేలా చర్యలు తీసుకుంటున్నామని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం వెలుగోడు మండలం ఎమ్మెల్యే బుడ్డా స్వగ్రామమైన వేల్పనూరు గ్రామంలో పార్టీ నాయకులతో ఒక సమావేశాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ శ్రీశైలం నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల నిర్వహణపై ఆయా మండలాల పరిశీలకులు పాల్గొన్నారు. శ్రీశైలం, ఆత్మకూరు,వెలుగోడు, బండి ఆత్మకూరు మహానంది మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పార్టీ కార్యదర్శులు కార్యకర్తలతో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే బుడ్డా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం గత మూడు రోజుల నుండి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా తల్లికి వందనం కార్యక్రమాన్ని అమలులోకి తెచ్చిందన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి ఒక్క పేద కుటుంబం లబ్ధి పొందాలి అనేదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్దేశమని అన్నారు. ఈ పథకం ద్వారా ఏ ఒక్క కుటుంబం కూడా తమకు తల్లికి వందనం పథకం అందలేదని అనరాదని అన్నారు . ఈ పథకం ద్వారా ఎవరైనా లబ్ధి చెందకపోతే అటువంటివారిని అందర్నీ గుర్తించాలని కార్యకర్తలకు సూచించారు. వారికి సంబంధించిన ఆధార్ కార్డు రేషన్ కార్డు బ్యాంకులో లింక్ అప్ అయిన ఫోన్ నెంబరు తీసుకొని సంబంధిత సచివాలయాలకు వెళ్లి విచారించి ఈ పథకానికి వారు కూడా అర్హులయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దీపం పథకానికి సంబంధించి కూడా ఇదే విధంగా చర్యలు చేపట్టాలని బుడ్డా విజ్ఞప్తి చేశారు. పార్టీ కార్యకర్తలు అందరూ సమిష్టిగా క్లస్టరు,గ్రామ లీడర్ యూనిట్, మండల అధ్యక్షులతో కలిపి ఒక సమావేశాన్ని నిర్వహించిన తర్వాత అందరూ కలిసి ఇంటింటా తిరిగి తల్లికి వందనం పథకం అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కూడా కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో శ్రీశైలం, వెలుగోడు ఆత్మకూరు, మహానంది,బండి ఆత్మకూరు,మండలాలకు చెందిన పార్టీ పరిశీలకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఈనెల 23న మూలపెద్దమ్మకు 16 రోజుల పండుగ



**దొర్నిపాడు జూన్ 16 పల్లె వెలుగు న్యూస్** దొర్నిపాడు మండలంలోని డబ్ల్యూ గోవిందిన్నే గ్రామంలో ఈనెల 8 ,9 10 తేదీలలో పెద్దమ్మ దేవరఅంగరంగ వైభవంగా జరిగింది దేవర ముగిసిన 16 రోజులకు పండుగను అమ్మవారికి చేయడం ఆనవాయితీ గవస్తున్నట్లుఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఈ పండుగను ఈనెల 23వ తేదీన నిర్వహిస్తామని వారు తెలిపారు, ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు భక్తులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు, పండుగ అనంతరము అమ్మవారికి యధా ప్రకారం ముక్కులు శుభకార్యములు చేసుకోవచ్చని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

# జవాబుదారీతనంతో అర్జీలు పరిష్కరించాలి

## అధికారులకు కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఆదేశాలు

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 14 ఫిర్యాదులు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రజల నుండి వస్తున్న అర్జీలను సంబంధిత అధికారులు జవాబుదారీతనంతో సత్వరమే పరిష్కరించాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 14 అర్జీలు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ అర్జీదారులకు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ యన్.చిన్నరాముడు, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, ఎంఈలు శేషసాయి, లీల ప్రసాద్, టిడ్కో అధికారి పెంచలయ్య, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన అర్జీల్లో కొన్ని..**

1. సంజయ్‌గాంధీ నగర్ నందు కల్వర్టు నిర్మించాలని స్థానికులు ఉపేంద్ర, అఖిల్ విన్నవించారు. 2. గోవర్ధన్ నగర్ నందు తాగునీటి సమస్య పరిష్కరించాలని ప్రజా చైతన్య పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శివశంకర్, కార్యదర్శి క్రాంతి కుమార్ కోరారు. 3. సంతోష్ నగర్ ఉమాన్ నగర్ నందు డ్రైనేజీ కాలువలు, రహదారులు లేవని, పిచ్చి మొక్కలు పెరిగిపోయాయని స్థానికులు ఇందిరా దేవి, రమణయ్య, రంగముని, తదితరులు ఫిర్యాదు చేశారు. 4. సంతోష్ నగర్ పార్కును అభివృద్ధి చేయాలని సంతోష్ నగర్ డెవలప్మెంట్ సొసైటీ కార్యదర్శి టి.రంగయ్య అర్జీ ఇచ్చారు. 5.




కృష? నగర్ వై.పి. క్రేన్లు వెనుక ప్రాంతంలో వీధి దీపాలు మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు మల్లికార్జునయ్య, మల్లేష్, మధు కోరారు. 6. ఎర్ర బురుజు వీధి, పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం ప్రాంతాల్లో మ్యాన్ హెూల్ మరమ్మత్తులు చేపట్టాలని జనసేన పార్టీ 11వ వార్డు ఇంచార్జ్ కాశపోగు ప్రకాశ్ కోరారు.

# బస్సు పాసుల కోసం విద్యార్థులు నాన్న పాట్లు.

## గంటల తరబడి నిరీక్షణ.

## ఇబ్బంది పడుతున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు.

## పర్యవేక్షించవలసిన అధికారులు ఎక్కడ ?




**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల బస్టాండులో బస్సు పాసుల కోసం విద్యార్థులు నానాపాట్లు పడుతూ గంటల తరబడి నిరక్షణ చేస్తున్నారు. సోమవారం నుండి స్కూలు కాలేజీలు ప్రారంభమయ్యాయి. విద్యార్థులు తమ పాసుల కోసం బస్టాండులో బస్సు పాస్ సెంటర్ వద్ద వందల మంది క్యూలు కట్టారు. బస్టాండు ఆవరణములో బస్సు పాస్ సెంటర్ ఒకటే ఉండడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు నానా ఇక్కట్లు పడుతూ, కొంతమంది విద్యార్థులు బస్సు పాస్ కోసం క్యూలో నిలబడి కళ్లకు మబ్బు వచ్చి కింద పడిపోతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. పాసుల సీజన్ ఉండడంతో బస్టాండులో ఒకే ఒక బస్ పాస్ సెంటర్ పెట్టడంతో విద్యార్థులు నానా ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని విద్యార్థులు వాపోతున్నారు. బస్సు పాసు కోసం విద్యార్థులు ఉదయం 10 నుండి నాలుగు ఐదు గంటల వరకు నిరీక్షణ చేసిన బస్సు పాసు దొరకడం కష్టముగా మారిందని విద్యార్థులు వాపోతున్నారు. బస్సు పాస్ సెంటర్ అదనముగా ఓపెన్ చేసి విద్యార్థులకు ఇక్కట్లు లేకుండా బస్సు పాసులు త్వరగా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, పలువురు విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# అర్జీల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలి



## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** అర్జీల పరిష్కారంలో నాణ్యత ఉండేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారాల పై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిరీ?త గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు....పిజిఆర్ఎస్ కు సంబంధించి రీఓపెన్ కేసుల మీద ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను అలసత్వం వహించకుండా పెండింగ్ లో లేకుండా ఎప్పటికపుడు చూడాలన్నారు.. సిఎంఓ గ్రీవెన్స్ కు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 9, కర్నూలు ఆర్డీఓ వద్ద 6, పత్తికొండ ఆర్డీఓ వద్ద 4, కలెక్టరేట్ ఏఓ వద్ద 3, సర్వే ఏడి , విద్య శాఖ, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్, డిఆర్డిఏ పిడి, ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 17 న కర్నూలు నగరంలో పారిశుధ్య కార్మికులతో యోగా కార్యక్రమం నిర్వహణ థిమాటిక్ యోగా కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17 న కర్నూలు నగరంలోని ఔట్ డోర్ స్టేడియం లో పారిశుధ్య కార్మికులతో యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ తెలిపారు..ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు వారి సిబ్బంది కూడా హాజరు కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..కార్యక్రమం విజయవంతం అయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు ను ఆదేశించారు.. జూన్ 21 వ తేదీ ప్రపంచ యోగా దినోత్సవంలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వైజాగ్ లో నిర్వహించే యోగా కార్యక్రమంలో పాల్గొననున్నారన్నారు..రాష్ట్రంలో జూన్ 21 వ తేదీన యోగా కార్యక్రమంలో 2 కోట్ల మంది ప్రజలు పాల్గొననున్నారని, ఇందులో భాగంగా కర్నూలు జిల్లా నుండి దాదాపు 11 లక్షల మంది పాల్గొనేలా రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందన్నారు..ఈ సందర్భంగా జిల్లా అంతటా అన్ని వేదికల్లో ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ఆయా మండలాల్లో యోగా కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్లు, తహసిల్దార్లు, ఎంపిడిఓ లను ఆదేశించారు..మండల స్పెషల్ అధికారులు వారికి కేటాయించిన మండలాలకు వెళ్లి సంబంధిత సిబ్బందితో సమీక్ష నిర్వహించుకుని గుర్తించిన వెన్యూ ప్రదేశాలలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమాలను పకడ్బందీగా విజయవంతంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. యోగా కు సంబంధించి నిర్వహించిన వివిధ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.. కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..



# అన్నదాత సుఖీభవ పథకం పొందాలంటే ఈ కేవైసీ తప్పనిసరి

## మండల వ్యవసాయ అధికారిని ప్రమీలజి



**దొర్నిపాడు జూన్ 16 పల్లె వెలుగు న్యూస్** దొర్నిపాడు మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులందరూ ప్రభుత్వం అందించే అన్నదాత సుఖీభవ పథకం కింద భరోసాపొందాలంటే ఈ, కే,వై,సీ తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిని ప్రమీల తెలిపారు, ఈ సందరరేగా ఆమెమాట్లాడుతూ రైతుల కొరకు ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద వారి ఖాతాల్లో డబ్బు జమ చేస్తుందని ఆమె తెలిపారు ఈ పథకం వర్తించాలంటే తప్పనిసరిగా ఈ, కే,వై,సీ చేయించుకున్న వారికి మాత్రమే వర్తిస్తుందని ఆమె అన్నారు ,ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# జర్నలిస్టు పిల్లల చదువులకు భరోసా






## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి. జూన్ 16 . పల్లె వెలుగు ):నంద్యాల జిల్లాలో పనిచేస్తున్న పాత్రికేయుల పిల్లల చదువుకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అన్నారు.సోమవారం నంద్యాల పట్టణంలోని నూనెపల్లిలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు నిర్వహించిన పీజీఆర్ఎస్ లో ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టుల మిత్రబృందం నంద్యాల జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్య అందించాలని వినతి పత్రాన్ని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాత్రికేయుల పిల్లల ఫీజు రాయితీ విషయంలో ప్రభుత్వ జిల్లా మరియు మండల విద్యాశాఖ అధికారులు మీకు సహకారం అందిస్తారని భరోసనిచ్చారు.అదే విధంగా రానున్న రోజుల్లో ఫీజు రాయితీపైన విద్యాశాఖ అధికారులు సమీక్షించి నిర?యం తీసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారి జనార్ధన్ రెడ్డిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.అనంతరం ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుల పిల్లల భవిష్యత్తు కోసం ఉచిత విద్య అందించాలని జిల్లా కలెక్టర్ వారిని కోరగా, సానుకూలంగా స్పందించారన్నారు.త్వరలో ఈ విషయంపైన కలెక్టర్ ఆదేశాలు జారీ చేసే అవకాశం ఉందన్నారు.జాతీయ కార్యదర్శి యలనాటి జాషువా మాట్లాడుతూ రానున్న రోజుల్లో పాత్రికేయుల సంరక్షణకు ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ పనిచేస్తుందన్నారు.కేవలం పాత్రికేయులకే కాకుండా ప్రజా సమస్యలపైన కూడా ఐరా పనిచేస్తుందని తెలిపారు.ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లెజెండ్ శ్రీను మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం,

మరియు తమ హక్కుల సాధన కోసమే ఐరా పనిచేస్తుందని,రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం మరియు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఐరా పనిచేస్తుందని అన్నారు.పాఠశాలలో ఫీజులు కట్టలేని కలం వీరులకు మేమంతా అండగా ఉంటూ వారి సంక్షేమం మరియు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐరా రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ బాబు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ బాబు,జిల్లా కార్యదర్శి రంగ మరియు ఐఆర్ఏ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మహానంది క్షేత్రంలోసజ్జల రామకృష్ణారెడ్డికి పుట్టినరోజా శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి



అమరావతి. జూన్ 16 . (నంది పత్రిక ):వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ పొలిటికల్ అడవైజరి కమిటీ కో- ఆర్డినేటర్, పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృషా?రెడ్డి 67 వ పుట్టినరోజు సందర్భంగా సోమవారం నందికొట్కూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకట స్వామి శుభాకాంక్షలు తెలిపారు. అమరావతి లోని కేంద్ర కార్యాలయంలో సజ్జలను లబ్బి వెంకట స్వామి కలసి శాలువాతో సన్మానించారు. ఆయన నిండు నూరేళ్లు వర్ధిల్లాలి అని లబ్బి వెంకట స్వామి ఆకాంక్షించారు. సజ్జల రాజకీయ సేవలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎంతో అవసరం అని లబ్బి కొనియాడారు

# కేంద్రమంత్రిని కలిసిన ... జిల్లా ఎస్పీ.



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషి విచ్చేశారు. ఈ సంధర్బంగా సోమవారం కేంద్రమంత్రిని కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మర్యాదపూర్వకంగాకలిసిపుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీవారితో పాటు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాషా ఐఏయస్ , ఎమ్మిగనూరు డిఎస్పీ ఉపేంద్రబాబు , మంత్రాలయం సిఐ రామాంజులు ఉన్నారు.

# యోగా చేయండి - శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పొందండి



## -టేక్కే మార్కెట్ యార్డు ప్రాంగణంలో 5200 మందిచే యోగాభ్యాసనాలు

## -రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

నంద్యాల ప్రతినిధి. జూన్ 16 .పల్లె వెలుగు :రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ యోగ క్రియలను ఆచరించి శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పొందాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. సోమవారం నంద్యాల పట్టణంలోని టేక్కే మార్కెట్ యార్డు ప్రాంగణంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిధిగా పాల్గొని యోగాసనాలు వేశారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి. విషు?చరణ్ తదితరులతో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పండుగ వాతావరణంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో దాదాపు 5200 మంది ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ యోగ చేయడం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించడం, ఏకాగ్రతను పెంచడంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంలో సహాయపడుతుందన్నారు. అమరావతి రాజధాని శంకుస్థాపనకు ప్రధానమంత్రి వచ్చిన సందర్భంలో జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి రావలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ సందర్భాన్నీ పురస్కరించుకొని యోగ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. వయసు సహకరించకపోయిన ఆరోగ్యం కోసం తాను ప్రతిరోజు నడకతో పాటు స్కిప్పింగ్ చేసే అలవాటు వుండేదన్నారు. కడుపునిండా తిని యోగా చేస్తే ఏం ప్రయోజనం వుండదని, శ్రద్ధ ఆసక్తిని ఉంటేనే యోగా చేయగలుగుతామన్నారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రతి మనిషి తన జీవన శైలిలో యోగాను నిత్యం అలవరచుకుంటే సంపూర? ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నెల రోజుల పాటు అన్ని గ్రామ, మండల, పట్టణ ప్రాంతాల్లో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేసి సంపూర? ఆరోగ్యం, ప్రశాంతతను అలవర్చుకోవాలన్నారు. జిల్లాలో ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన శ్రీశైలం, మహానంది, బెలుం గుహల ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. జూన్ 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా దాదాపు 7.6 లక్షల మంది యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు నమోదు అయ్యారని ఎందుకోసం ప్రతి గ్రామ, వార్డు అన్ని ప్రాంతాల్లో పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమం చేపట్టేందుకు పటిష్ట ప్రణాళిక రూపొందించామని కలెక్టర్ తెలిపారు. యోగా చేయడం వల్ల కుటుంబాన్ని కార్యాలయాన్ని సమతుల్యం చేస్తూ ఒత్తిడికి గురికాకుండా ఉత్సాహంగా పనిచేసేందుకు ఉపకరిస్తుందన్నారు. ప్రస్తుతం చేసిన యోగ ప్రోటోకాల్ ప్రతినిత్యం ఆచరించాలన్న ప్రధాన ఉద్దేశంతోనే ప్రభుత్వం నెలరోజుల పాటు యోగా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని... ఈ మేరకు ఉద్యోగులందరూ నిత్యము యోగాను ఆచరించి ఆరోగ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని పొందాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడానికి సహకరించిన హెల్త్ ఆయుష్ శాఖలను, రామచంద్ర మిషన్ సభ్యులు, యోగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ అందరితో కలిసి యోగా చేయడం వల్ల మానసిక ఉత్తేజితంగా ఉందని.. ప్రతినిత్యం అలవరచుకుంటే శరీరారోగ్యం బాగుంటుందన్నారు. ఈ నెల 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 5 కోట్ల మందిచే యోగభ్యాసనాలు వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని



పలు పర్యాటక ప్రాంతాలైన శ్రీశైలం, మహానంది, బెలూం గుహలలో యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. అదే విధంగా అహోబిలం, పచ్చర్లలో కూడా యోగ కార్యక్రమాలు చేయాల్సి ఉందన్నారు. యోగ అనేది మానవ జీవనశైలిలో భాగం చేసుకోవాలన్నారు. జిల్లాలో యోగ పట్ల ఆసక్తి ఉండి నమోదు చేసుకున్న 7.60 లక్షల మందికి 380 మాస్టర్ ట్రైనర్స్, 4900 ట్రైనర్స్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు.అంతకుముందు రామచంద్ర మిషన్ యోగా గురువు ఆషా, బృంద సభ్యులు యోగాంధ్ర కార్యక్రమంలో వృక్షాసనము, వక్రాసనము, సేతు బందాసనం, తాడాసనం, ఉత్తాన పాదాసనము, పవనముక్తాసనము, అర్థ చక్రాసనం, శలభాసనము, ఉష్ట్రాసనం, పాదహస్తానము, దండాసనము మొదలైన ఆసనాలను వేయించారు. అలాగే కపాలభాతి, అనులోమ విలోమ, శీతలి, భ్రామరి మొదలైన విధానాలతో ప్రాణాయామం చేయించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఆర్డిఓ విశ్వనాథ్, డీఎంహెచ్ఓ వెంకటరమణ, ఆయుష్ సీనియర్ మెడికల్ అధికారి యశోధర, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు యోగాంధ్ర కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.



# రేపు పారిశుద్ధ్య కార్మికులతో సాముహిక యోగా

## జిల్లా నుండి హాజరుకానున్న 5 వేల మంది

## ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ యస్.రవీంద్ర బాబు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో యోగా మాసోత్సవంలో భాగంగా మంగళవారం 5 వేల మంది పారిశుద్ధ్య కార్మికులతో సాముహిక యోగా ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు తెలిపారు. సోమవారం ఇందుకు సంబంధించి ఔట్ డోర్ స్టేడియం మైదానంలో ఏర్పాట్లను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని గత నెల రోజులుగా అనేక చైతన్యపరమైన కార్యక్రమాలు నిర్వహించామని, అనేక వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేసి యోగా ఆసనాల శిక్షణను ఇచ్చామన్నారు. మంగళవారం ఔట్ డోర్ స్టేడియంలో 5 వేల మంది పారిశుద్ధ్య కార్మికులతో సాముహిక యోగా ప్రదర్శనను నిర్వహిస్తున్నామని, జిల్లా నలుమూలల నుండి పారిశుద్ధ్య కార్మికులు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరవుతారని చెప్పారు. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, నగర ప్రజలు సైతం హాజరు కావాలని కమిషనర్ కోరారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈ గంగాధర్, గిరిరాజ్, నరేష్, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా దేవాలయ భూముల వేలం పాటలు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 16 : దేవాలయ భూములకు సంబంధించి గత నాలుగు రోజులుగా జరుగుతున్న వేలంపాటలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. పోలీసుల సహకారం తోపాటు రైతుల కూడా ప్రశాంత వాతావరణంలో వేలం పాటలో పాల్గొంటూ దేవాదాయ శాఖ అధికారులకు సహకరిస్తూ ఉన్నారు. సోమవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్నపాడు గ్రామంలో ని దేవాలయాలకు సంబంధించిన భూములను ఒక ఏడాది కౌలు నిమిత్తమై వేలం పాటలను నిర్వహించారు. కోదండరామస్వామి చెన్నకేశవ స్వామి ఈశ్వర స్వామి దేవాలయాలకు సంబంధించి 43.03 ఎకరాల భూమికి వేలంపాట నిర్వహించారు. ప్రస్తుతం 9,57,600 రూపాయలకు వేలంపాట జరిగింది గత సంవత్సరం 918,900 రూపాయలకు వేలం జరుగగా ప్రస్తుతం 38,700 రూపాయల ఆదాయం లభించింది. ఓంకార దేవస్థానానికి సంబంధించి 3.51 ఎకరాల భూమికి వేలంపాట నిర్వహించగా ప్రస్తుతం లక్ష్య 26,500 జరిగింది. గత సంవత్సరం 1,7,500 రూపాయలకు వేలంపాట జరుగగా 19 వేల రూపాయల ఆదాయం లభించింది. పర్యవేక్షణ అధికారి గోపి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్ పోలీస్ సిబ్బంది దేవస్థాన సిబ్బంది నాగరాజు అర్చకులు గ్రామస్తులు రైతులు వేలం పాటలలో పాల్గొన్నారు

# బాబు ఉద్యోగమైన ఇవ్వండి.

## లేదంటే నిరుద్యోగ భృతి అయిన అమలు చేయండి ఏఐవైఎఫ్.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. సీఎం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం 20 లక్షల ఉద్యోగాలు ఎప్పుడు ఇస్తారని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి జీ నాగరాముడు లు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. లనంద్యాల పట్టణంలోని స్థానిక సామి రెడ్డి భవన్ నందు ఉద్యోగ, నిరుద్యోగ భృతి పోరాటానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాసులు, నాగరాముడు మాట్లాడుతూ 2024 ఎన్నికలకు ముందు అప్పుడు ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం యువకులను మోసం చేసిందని ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇస్తానని ఇవ్వకుండా నిరుద్యోగులను దగా చేసిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంపద సృష్టించి 20 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని లేదంటే నెలకు మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తానని, హామీ ఇచ్చి అధికారం చేపట్టి సంవత్సరం పూర్తయిన ఉద్యోగాల కల్పన, నిరుద్యోగ భృతి మర్చిపోయరని అన్నారు. కూటమి ప్రభుత్వం కాలయాపన చేస్తూ 2014 ఎన్నికల మాదిరిగానే చివరి మూడు నెలల్లో నిరుద్యోగ భృతి ఇచ్చే విధంగా నిర్లక్ష్యం చేస్తున్నారని, అయితే ముఖ్యమంత్రి నిర్లక్ష్యాన్ని రాష్ట్రవ్యాప్తంగా యువకులు నిరుద్యోగులు గమనిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం మెడలు వంచన ఉద్యోగాల, లేకుంటే నిరుద్యోగ భృతి సాధించేందుకు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర గవర్నర్ కి అర్జీలు పంపే కార్యక్రమంనికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో యువకులు, నిరుద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ స్పందించి ఉద్యోగాలైన కల్పించాలి లేదంటే వెంటనే నిరుద్యోగ భృతి అలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని ఏడుపక్షంలో ఏఐవైఎఫ్ గా రాష్ట్రవ్యాప్తంగా సమరశీల పోరాటాలు 20 ఇస్తామని ఎమ్మెల్యే మంత్రుల ఇల్లను ముట్టడిస్తామని, దానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ కార్యదర్శి ప్రసాదు రవి ,విషు?, ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ.

## ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి

కేసముద్రం, జూన్ 16 పల్లె వెలుగు మండలంలోని కల్వల మోడల్ స్కూల్ విద్యార్థులకు స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రిన్సిపాల్ పరిమి నవీన్, ఉపాధ్యాయ బృందంతో కలిసి సోమవారం పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభానికి ముందే ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పాఠశాలలకు సరఫరా చేయడం సంతోషకరమన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ ప్రకాష్, సోమయ్య, నాగరాజు, పార్థసారధి, సురేందర్, నరసయ్య, దుర్గాప్రసాద్, విజయ కుమారి, శ్వేత, శ్రీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేటీఆర్ సెల్‌ఫోన్ సీజ్‌కు ఏసీబీ అధికారుల యత్నం.. తీసుకు రాలేదన్న కేటీఆర్

ఫార్ములా ఈ-రేసు నిర్వహణలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలకు సంబంధించిన కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారుల ముందు విచారణకు హాజరయ్యారు. దాదాపు 8 గంటల పాటు అధికారులు ఆయనను విచారించారు. ఈ సందర్భంగా కేటీఆర్ సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకునేందుకు అధికారులు ప్రయత్నించారు.

# రూ. 86 లక్షలు తీసుకొని కూరగాయల మార్కెట్ యార్డు యుకె రాఘవేంద్ర డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అతనిపైన చర్యలు తీసుకోవాలని. అడిగితే దాడి చేస్తున్నారని ఎమ్మిగనూరు కు చెందిన ఈరప్ప ఫిర్యాదు





## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ... కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ . ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 93 ఫిర్యాదులు.

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ. కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 93 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...** 1) హైదరాబాద్ లోని ఒక సాఫ్ట్ వేర్ కంపెనీలో నా కుమారుడు జహీర్ భాషా కు ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ. 2 లక్షల 50 వేలు తీసుకొని కర్నూలుకు చెందిన శీలం ధరణి మోసం చేసిందని న్యాయం చేయాలని కర్నూలు, బి.క్యాంపుకు చెందిన ఆశాజహ ఫిర్యాదు చేశారు.

2) నేను డిగ్రీ చదివాను. మాధవరం గ్రామంలోని స్టీల్ ఫ్యాక్టరీ లో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి ఒక వ్యక్తి రూ. 1 లక్ష 50 వేలు తీసుకొని మోసం చేశాడని కోసిగి గ్రామానికి చెందిన పరుశురాముడు ఫిర్యాదు చేశారు.

3) రూ. 2 లక్షల విలువ గల వరి బస్తాలను తీసుకొని డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న కర్నూలు బుధవార పేట కు చెందిన కృష?స్వామి పై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కర్నూలు, వాసవినగర్ కు చెందిన వెంకటలక్ష్మీ ఫిర్యాదు చేశారు.

4) జోహారాపురం ఇందిరమ్మ ఇళ్ళల్లో నా ప్లాట్ ను ఆక్రమించుకోవడానికి కొంతమంది వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని కర్నూలుకు చెందిన రంగారెడ్డి ఫిర్యాదు చేశారు.

5) రూ. 86 లక్షలు తీసుకొని కూరగాయల మార్కెట్ యార్డు యుకె రాఘవేంద్ర డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అడిగితే దాడి చేస్తున్నారని ఎమ్మిగనూరు కు చెందిన ఈరప్ప ఫిర్యాదు చేశారు.

6) నేను కోనుగోలు చేసిన 3 సెంట్ల స్థలంలో ఇంటిని నిర్మించుకోకుండా బంకు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నధరణి పోగుల లవ కుమార్ పై చర్యలు తీసుకోవాలని మునగాల గ్రామానికి చెందిన ఆంజనేయులు ఫిర్యాదు చేశారు.

7) మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం క్రింద ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న నన్ను రాజీనామా చేసి వెళ్లిపోవాలని మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని చిప్పగిరి మండలం, కుందనగుర్తి గ్రామానికి చెందిన ఆనంద్ ఫిర్యాదు చేశారు

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధరరేగా కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా, సీఐ లు పాల్గొన్నారు.

# యోగాంధ్రలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి

### నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన మోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు కోరారు. సోమవారం ఖానా ఖజానా వద్ద 'స్ట్రీట్ యోగ' ఆసనాల శిక్షణలో ఆయన పాల్గొన్నారు. ఈ సందరరేగా మేనేజర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను అధికారులు చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ మోగా శిక్షణ ఉచితంగా పొంది, తమ రోజువారీ జీవితంలో యోగాను అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. మంగళవారం ఔట్‌డోర్ స్టేడియం మైదానంలో నిర్వహించనున్న సాముహిక యోగా ప్రదర్శనలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో టీజీవి కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, జెంటిల్మెన్ వాకర్, అసోసియేషన్ సభ్యులు కెవి రమణ, సీవీ రెడ్డి, సత్యం, డాక్టర్ రాజశేఖర్, నాగ్ అరుణ్, బిఎస్ఎన్ఎల్ రమణ, వేణు, కే.శివయ్య, తదితరులు



# పోలీసు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"కార్యక్రమానికి 114 ఫిర్యాదులు.

## విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం. ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడండి. జిల్లా ఎస్పీ. అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ .

**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 16-06-2025) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 114 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందరరేగా ఎస్పీ ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిరీ?త గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో సివిల్ తగాదాలు,కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి. ఈ సందరరేగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా పి జి ఆర్ ఎస్ ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలియజేశారు.




# కస్తూర్బా బాలికల పాఠశాలకు బుట్టా ఫౌండేషన్ ద్వారా,,,, కంప్యూటర్, ప్రింటర్ విరాళం,,

### విద్యార్థుల ఆకాంక్షకు స్పందనగా బుట్టా ప్రతుల్ సహాయం



**ఎమ్మిగనూరు, పల్లె వెలుగు జూన్ 16** ఎమ్మిగనూరు పట్టణంలోని మైనారిటీ కాలనీలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు బుట్టా ఫౌండేషన్ వారు కంప్యూటర్ మరియు ప్రింటర్‌ను విరాళంగా అందజేశారు. ఈ సందరరేగా పాఠశాల విద్యార్థుల భవిష్యత్తు విద్యకు అవసరం ఉందన్న అంశాన్ని గుర్తించి, ఫౌండేషన్ తరపున ఈ సహాయాన్ని అందించారని నిర్వాహకులు తెలిపారు. గతంలో పాఠశాలను సందర్శించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ , విద్యార్థుల నుండి కంప్యూటర్ అవసరంపై వచ్చిన అభ్యర్థనను గుర్తుచేసుకుని, తన సతీమణి బుట్టా సాహితి తో కలిసి ఈ రోజు పాఠశాల ప్రిన్సిపాల్ కి పరికరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బుట్టా ఫౌండేషన్ మేనేజర్ చరిత, నాయకులు సయ్యద్ చాంద్, కరీమ్ తదితరులు పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సాయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుట్టా ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# రెవెన్యూ అధికారులు చిత్త శుద్ధి తో ప్రజలకు సేవలు అందించాలి





## అర్జీదారుల సమస్యలను సకాలంలో పరిష్కరించి అర్థమయ్యే రీతిలో ఎండార్స్‌మెంట్ లు ఇవ్వాలి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధి తో ప్రజలకు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. సోమవారం మధ్యాహ్నం నందవరం తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ రూమ్, రికార్డు రూము లను పరిశీలించారు. నందవరం మండలంలో రీ సర్వే కింద ఎన్ని గ్రామాలు పూర్తయ్యాయని కలెక్టర్ తహసిల్దార్ ఆరా తీశారు.. 13 గ్రామాలు పూర్తయ్యాయని, మరో నాలుగు గ్రామాల్లో చేయాల్సి ఉందని అధికారులు కలెక్టర్ కు వివరించారు. రీ సర్వే లో పొరపాట్లు జరుగకుండా జాగ్రత్తగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. మ్యూటేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న రైతులకు ఫారం 8 ద్వారా ఆ సర్వే నంబర్లు ఉన్న రైతులందరికీ నోటీసులు అందజేసి, విచారణ చేసి, పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. మ్యుటేషన్, రీ సర్వే ప్రక్రియలో నోటీసులు ఇవ్వడంతో పాటు, ఆ నోటీసులను అందించినట్లు రుజువులు ఉంచుకోవడం చాలా ముఖ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు.. శాశ్వత కుల ధృవీకరణ పత్రం మంజూరు చేయడం ద్వారా ప్రతిసారి అర్జీ దారులు కార్యాలయం చుట్టూ తిరిగే అవసరం ఉండదు కాబట్టి శాశ్వత కుల ధృవీకరణ పత్రం జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ఆదాయ ధ్రువీకరణ పత్రం అర్జీ దారులకు త్వరగా అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను గడువులోపు పరిష్కరించాలన్నారు... ఈరోజు నిర్వహించిన పబ్లిక్ (గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) ఎన్ని అర్జీలు వచ్చాయని కలెక్టర్ తహసీల్దార్ ని అడిగి తెలుసుకున్నారు..అర్జీ దారుల సమస్యలను సకాలంలో పరిష్కరించి అర్థమయ్యే రీతిలో ఎండార్స్‌మెంట్ లు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.. వ్యక్తిగతంగా మాట్లాడి, అర్జీ దారులు సంతృప్తి పొందేలా సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ గారి వెంట ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, నందవరం మండల తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో పుల్లయ్య, తదితరులు ఉన్నారు.

# నాగమల్లేశ్వర్ రెడ్డి - రుక్మిణి దంపతులకు ప్రథమ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు!

**పల్లెవెలుగు–** సిరివెళ్ల మండలం, నందిపత్రిక సిరివెళ్ల రిపోర్టర్ నాగమల్లేశ్వర్ రెడ్డి , వారి ధర్మపత్ని రుక్మిణి వారి ప్రథమ వివాహ వార్షికోత్సవం సందరరేగా నంది పత్రిక తరఫున మా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ శుభదినం సందరరేగా, అన్నెం నాగమల్లేశ్వర్ రెడ్డి, రుక్మిణి దంపతులు నిండు నూరేళ్లు పిల్లాపాపలతో, అష్టైశ్వర్యాలతో, పాడిపంటలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నాము.



## తిరుగులేని ఫలితాలతో విజయదుందుభి మోగించిన ఎస్.డి.ఆర్ ఆకాంక్ష జూనియర్ కాలేజి విద్యార్థులు.

**పల్లె వెలుగు నంద్యాల.** ఈ నెల 14 వ తేదిన విడుదల అయిన ఎన్ టి ఏ, ఎన్ ఈ ఈ టి 2025 ఫలితాల నందు ఆల్ ఇండియా ర్యాంకులు సాధించిన ఎస్.డి.ఆర్ ఆకాంక్ష జూనియర్ కాలేజి విద్యార్థులు పి. భువన్ తేజ -610 మార్కులు (ఎం ఐ అర్ - 221), పివి. జితేంద్ర - 543 మార్కులు (ఎం ఐ అర్ %--% 6586), వై ద శిక్షిత్ రెడ్డి - 535 మార్కులు (ఎం ఐ అర్ - 8446), ఎం ముని జాహ్నవి - 530 మార్కులు (ఎం ఐ అర్ - 9642), బి. హనోక్ సూరేణ రాజ్ - 424 మార్కులు (ఎం ఐ అర్ - 8774(ఎస్ సి), వై. అఖిల - 414 మార్కులు (ఎం ఐ అర్ - 10611 (ఎస్ సి) తో ప్రభంజనం సృష్టించడంతో ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ విద్యార్థులను వారి కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందరరేగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మన నంద్యాల విద్యార్థులు ఆల్ ఇండియా లెవెల్ లో ఇలాంటి ర్యాంకులు సాధించిడం మన నంద్యాల జిల్లాకు గర్వకారణం అన్నారు. ఈ సందరమీుగా అత్యధిక ర్యాంకులు సాధించిన విద్యర్థినీ, విద్యార్థులను మరియు ఇందుకు కృషి చేసిన చైర్మన్ కొండా రెడ్డి ని మరియు అధ్యాపకులను మంత్రి ఫరూక్ ప్రత్యేకముగా అభినందించారు. ఇలాంటి అదుతేమైన ఫలితాలను ప్రతి సంవత్సరం సాధించాలని, మన నంద్యాలను దేశ స్థాయిలో నిలబెట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటునట్లు తెలియజేశారు. అత్యధిక ర్యాంకులు సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ మాకు ఈ ఫలితాలు రావడానికి గల కారణం మాకు బోధించిన మా అధ్యాపకులు మరియు అధ్యాపకేతర బృందం అని తెలియజేయడం జరిగినది. ఉత్తమ ఫలితాలు రావడంతో మంత్రి ఫరూక్ చేతుల మీదుగా సన్మానించబడడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థిని, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు తెలిపారు. అలాగే ఈ ఫలితాలు రావడానికి కృషి చేసిన అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం వారికి చైర్మన్ కొండా రెడ్డి ప్రత్యేకముగా కృతజ్ఞతలు తెలియజేశారు.



# కార్పొరేట్ విద్యాసంస్థలకు తొత్తుగా మారిన కూటమి ప్రభుత్వం

## ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి
## కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలి
## పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు కె.భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్

**తిరుపతి పల్లె వెలుగు జూన్ 16** రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలకు తొత్తుగా మారి ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్న కూటమి ప్రభుత్వమని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) రాష్ట్ర అధ్యక్షుడు కె.భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ అన్నారు. తిరుపతి నగరంలో పిడిఎస్యు జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కె .భాస్కర్, వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నారాయణ, శ్రీ చైతన్య, ఎస్సార్,ఆక్స్‌ఫర్డ్, భాష్యం, ఎన్ఆర్ఐ లాంటి విద్యాసంస్థలు విచ్చలవిడిగా ధనమే ధ్యేయంగా ఫీజుల దోపిడీ చేస్తూ విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు అని అన్నారు. అదేవిధంగా యువగళం పాదయాత్రలో నారా లోకేష్ గారు ప్రభుత్వ విద్యాను బలుపేతం చేస్తూ కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటామని చెప్పి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ విద్యాసంస్థలపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా ప్రభుత్వ పాఠశాలల నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తారు. అదేవిధంగా జీవో నెంబర్ 77ను రద్దు చేస్తానని చెప్పి ప్రతి ఒక్క విద్యార్థికి ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని అమలు చేస్తానని హామీ ఇచ్చి విద్యా సంవత్సరం ప్రారంభమైన ఇప్పటివరకు రద్దు చేయలేదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3500 కొట్లా రూపాయల ఫీజులంబర్స్మెంట్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని తక్షణమే పెండింగ్లో ఉన్న బకాయిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ఆపాలని దానికి సంబంధించి జీవో నెంబర్ 107,108 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కావున కూటమి ప్రభుత్వం తక్షణమే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకి సిద్ధమైతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సునీల్, జునిత్ భాష, అంకన్న, సహాయ కార్యదర్శులు జాకీర్, రాంబాబు, వీరేంద్ర ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు మానస, ధనశేఖర్, అఖండ, రమణ, షారుక్ మొదలైన వారు పాల్గొన్నారు.




# హెల్త్ యూనివర్సిటీ మెంబర్ గా ఎన్నికైన డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థి నాయకులు....



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు జూన్ 16** ప్రొద్దుటూరు పట్టణంలోని నాగ దస్తగిరి రెడ్డి హాస్పిటల్ నందు విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ కమిటీ మెంబర్ గా ఎన్నికైన డాక్టర్ టి డి వరుణ్ కుమార్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్, ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొడవటికంటి నాగరాజు వారు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా హెల్త్ యూనివర్సిటీ పరిధిలో ఉన్న మెడికల్ కళాశాలలు నర్సింగ్ కళాశాలలో చదువుతున్న బడుగు బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తు ద ృష్టిలో పెట్టుకొని వారి యొక్క అభివ ృద్ధికి ప్రభుత్వ కళాశాలల అభివ ృద్ధికి క ృషి చేయాలని వారు తెలియజేశారు, ఈ సందర్భంగా డాక్టర్ టిడి వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైద్యరంగంలో ప్రజల కోసం తీసుకోవలసిన చర్యలపై విద్య వైద్యంలో తీసుకురావాల్సిన మార్పుల పైన నిరంతరం క ృషి చేస్తానని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ నాయకులు నాయక్, వంశీ పాల్గొన్నారు...

# విమానం ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలి

## మృతులకు సంతాపం తెలుపుతూ కొవ్వొత్తులతో నివాళులు
## విజయ్ కుమార్ (గిలిగిత్త),యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక నాయకులు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** అహ్మదాబాద్ విమానం ఘటన భారతదేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ప్రమాదంలో 230పైగా మ ృతిచెందారు. మ ృతులకు తమ సంతాపం తెలియచేస్తూ యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం(యుజెఎఫ్) మండల అధ్యక్ష, కార్యదర్శిలు మధుసూదన్,లోకేష్ ల ఆధ్వర్యంలో సోమవారం కల్లూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద వ్యవస్థాపక కార్యదర్శి నీలం సత్యనారాయణ అధ్యక్షతన కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. కార్యక్రమానికి కల్లూరు తహసీల్దార్ కె. ఆంజనేయులు,యుజెఎఫ్ వ్యవస్థాపక నాయకులు గిలిగిత్త విజయ్ కుమార్ హాజరై మాట్లాడారు. విమానం ప్రమాదంలో 230మందికిపైగా మ ృతి చెందడం బాధాకరం అన్నారు. కావున కేంద్రప్రభుత్వం తక్షణమే మ ృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని,వారి కుటుంబాల్లో ఒకరికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగావకాశం కల్పించాలని కోరారు. అలాగే గాయాలకు గురైన మెడికో విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించి,నష్ట పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుజెఎఫ్ జిల్లా ఈసి సభ్యులు విజయ్ కుమార్,కర్నూలు నగర అధ్యక్షులు నాగేంద్రుడు,నాయకులు కిషోర్, మండల సభ్యులు దామోదర,లక్ష్మి నారాయణ,జేమ్స్,గంగాధర్,తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.




# రేపటి నుండి ముద్దనూరు మండలం లో పొలం పిలుస్తోంది కార్యక్రమము




**ముద్దనూరు పల్లె వెలుగు జూన్ 16** ప్రతి రైతుకు నూతన పద్ధతులు ఆధునిక వ్యవసాయం గురించి అవగాహన కల్పించి ఉత్తమ రైతులుగా తీర్చి దిద్దడమే పొలం పిలుస్తోంది కార్యక్రమము. మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి. ముద్దనూరు మండలం లో ఖరీఫ్ సీజన్ 2025 కు సంబంధించి రేపటి నుండి మండలంలోని ఆయా గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకటక ృషా?రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వారం లో రెండు రోజుల చొప్పున ప్రతి మంగళవారం మరియు బుధవారం ఉదయం ఒక గ్రామము ,సాయంత్రం ఒక గ్రామము చొప్పున పొలం పిలుస్తోంది కార్యక్రమం జరుగుతుంది అని అన్నారు. రేపటి నుండి మండలంలో ఉప్పలూరు మదన్నగారిపల్లె లో పొలం పిలుస్తోంది కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుంది అన్నారు. అలాగే ఎల్లుండి(మర్నాడు) కోనాపురం,ఆకుతోటపల్లె,గ్రామాల్లో కార్యక్రమం జరుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు పాల్గొంటారు. ఖరీఫ్ సీజన్ లో సాగు చేసే పంటల గురించి అవగాహన కల్పిస్తూ,సాగు లో నూతన పద్ధతులు మరియు విత్తన శుద్ధి ,విత్తనాల ఎంపిక, ఎరువుల వాడకం,సేంద్రియ వ్యవసాయం ,పక ృతి వ్యవసాయం గురించి అవగాహన కల్పించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించి ఎక్కువ ఆదాయం వచ్చేటట్లు చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉదేశ్యం అని తెలిపారు. రైతులు స్వఛ్ఛంధముగా పాల్గొని ఆధునిక వ్యవసాయం గురించి మరియు సాగులో మెళకువలు తెలుసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు కూడా విరివిగా పాల్గొనాలని తెలిపారు.

# ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ వారి 14వ రాష్ట్ర ద్వైవార్షిక మహాసభలకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు ఆహ్వానం.




**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల చాబోలు గ్రామంలో ఉన్న ఏ.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ నందు జులై 13 వ తేదీ ఆదివారం ఉదయం పది గంటలకు జరుగు ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ వారి 14వ రాష్ట్ర ద్వైవార్షిక మహాసభలకు ఆంధ్రప్రదేశ్ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఏపీ సర్కిల్ సెక్రెటరీ వై మరి రెడ్డి , జమాల్ బాషా , శశి కుమార్ , నాగేంద్ర , రోఫ్, సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు ఉచిత రక్తం అందిస్తాం.

## హోల్ బ్లడ్ మరియు ప్యాకెడ్ సెల్స్ అందుబాటులో ఉన్నాయి.
## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



**పల్లె వెలుగు నంద్యాల.** తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులు జిల్లాలో ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రంలో నమోదు చేసుకుంటే ఉచితంగా రక్తం అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. సోమవారం కెసి కెనాల్ కార్యనిర్వహక ఇంజనీర్ కార్యాలయ ఆవరణంలో ఉన్న రక్త నిల్వ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి, కోశాధికారి నాగేశ్వరరావు, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్ బాబు, కోఆర్డినేటర్ అబ్దుల్ సమీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులు జిల్లాలో ఏర్పాటు చేసిన రక్త నిల్వ కేంద్రంలో నమోదు చేసుకుంటే ఉచితంగా రక్తం అందజేయడం జరుగుతోందన్నారు. అదే విధంగా రక్త నిల్వ కేంద్రంలో హోల్ బ్లడ్ మరియు ప్యాకెడ్ సెల్స్ విడివిడిగా అందుబాటులో ఉన్నాయన్నారు. ఈనెల 14న ప్రపంచ రక్తదాన దినోత్సవ సందర్భాన్నీ పురస్కరించుకొని రక్తనిధి నిల్వ కేంద్రంలో హోల్ బ్లడ్ మరియు ప్యాకెడ్ సెల్స్ అందుబాటులో వుంచామన్నారు. అత్యవసరమైన వ్యక్తులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం రక్త నిల్వ కేంద్రంలో ఉన్న ఫ్రీజర్, ఇంక్యూబేటర్, హాట్ ఎయిర్ ఓవెన్ పరికరాల పనితీరును కలెక్టర్ సిబ్బందిని అడిగి తెలుసుకొని వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా చూడాలన్నారు. అదే విధంగా రక్త నిల్వ కేంద్రంలో ప్రథమ చికిత్సలకు సంబంధించి కూడా అవసరం మేరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని నిర్వాహకులను కలెక్టర్ సూచించారు. అనంతరం ఆవరణంలో నీడను ఇచ్చే మొక్కలను పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం నిర్వాహకులు రక్త నిల్వ కేంద్రంలో ఏర్పాటు చేయాల్సిన సదుపాయాలపై కలెక్టర్ ఆరా తీశారు.

# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తాం. సిఐటియు.




**పల్లె వెలుగు నంద్యాల.** రాష్ట్రవ్యాప్తంగా 13000 మందికి పైగా ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని రాష్ట్ర మంత్రి నారాయణ కి సమ్మె నోటిస్ అందజేసిన సమస్యలను పరిష్కారానికి క ృషి చేయడం లేదని, ఈనెల 20 తర్వాత సమ్మెలోకి వెళితే ప్రజలు పడే ఇబ్బందులకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు కే మహమ్మద్ గౌస్,యూనియన్ అధ్యక్షులు రామాంజనేయులు, కార్యదర్శి రంగనాథ్, సహాయ కార్యదర్శి బాలదుర్గన్న లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా కి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం యూనియన్ గౌరవాధ్యక్షులు కే మొహమ్మద్ గౌస్, యూనియన్ అధ్యక్షులు రామాంజనేయులు, కార్యదర్శి రంగనాథ్, సహాయ కార్యదర్శి బాలదుర్గన్న మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని గత 15 రోజుల క్రితం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కి ఇంజనీరింగ్ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడం జరిగిందని, ముఖ్యంగా జీవో నెంబర్ 36 ప్రకారం కార్మికుల అందరికీ 21 వేల రూపాయలు ఇవ్వాలని, గ్రేడ్లలో ప్రకారం అయితే 24 వేల రూపాయలు వర్తించే అవకాశం ఉందని, పది సంవత్సరాలు చేసి రిటైర్ అయిన వారందరికీ 75 వేల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని, మ ృతి చెందిన కార్మికులకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికుల కు పదవి విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, చనిపోతే మట్టి ఖర్చులకు 20 వేల రూపాయలు ఇవ్వాలని, హెల్త్ అలవెన్స్ లను పెంచాలని కోరుతూ గత ప్రభుత్వాయంలో ఒప్పుకున్న హామీలకు వెంటనే జీవోలను విడుదల చేసి కార్మికులను కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వా హాయంలో 22 రోజుల సమ్మె కాలంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని టెంట్ ల దగ్గరికి వెళ్లి మున్సిపల్ కార్మికులకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు హామీ ఇవ్వడం జరిగిందని, అయితే అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన ఇంజనీరింగ్ కార్మికుల జీవితాలలో ఎలాంటి మార్పులు జరగడంలేదని సమస్యలను పరిష్కరించమంటే నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఇదేవిధంగా ప్రభుత్వం మొండిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇంజనీరింగ్ కార్మికులు చేయాల్సిన పనులను నిలిపివేస్తామని, అప్పుడు ప్రజలకు నీరు కరెంటు ఇతరత్రా ముఖ్యమైన పనులను నిలిపివేస్తామని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని ప్రజల నుండి తీవ్రమైన వ్యతిరేకత ప్రభుత్వం పైన ఏర్పడుతుందని ఇప్పటికైనా కళ్ళు తెరుచుకోకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

# అక్రమంగా కొబ్బరి చెట్ల నరికివేత

## కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన బాధితురాలు



**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని పార్నపల్లి గ్రామంలో పొలం గట్టు వెంట ఉన్న కొబ్బరి చెట్లను నరికి వేసిన ఘటన ఆలస్యంగా విలువకు వచ్చింది. దీనిపై ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పార్నపల్లి గ్రామానికి చెందిన పద్మావతి జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు బాధితురాలు పద్మావతి మాట్లాడుతూ పార్నపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 89 లో పొలం కలదు అన్నారు. ఈ పొలం గట్టు వెంట 40 సంవత్సరాలుగా పెంచిన పది కొబ్బరి చెట్లు ఉన్నాయని , కొబ్బరి చెట్లను ఈనెల తొమ్మిదవ తేదీన అదే గ్రామానికి చెందిన ద్వారం సుదర్శన్ రెడ్డి అతని భార్య పుష్పవతమ్మలు కలిసి జెసిబి తో అక్రమంగా కూల్చివేసి తమను నష్టపరిచారన్నారు. తమ కొబ్బరి చెట్లను ఎందుకు కూల్చి వేసారని ప్రశ్నించగా తమ పట్ల నిర్లక్ష్య ధోరణితో మాట్లాడుతూ బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. అధికారులు స్పందించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకొని, తమకు న్యాయం చేయాలని కోరారు. నరికివేతకు గురైన కొబ్బరి చెట్లు



# పుట్టగొడుగుల పెంపకంతో.. ఆరోగ్యం. ఆదాయం

## అసోసియేట్ డీన్ డాక్టర్ వి .జయలక్ష్మీ.



**మహానంది, పల్లె వెలుగు** పుట్టగొడుగుల పెంపకం వల్ల ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా ప్రయోజనాలు కలుగుతాయని మహానంది వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి .జయలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం మహానంది ఫారంలోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాలలో ఎం సి ఫారం, తిమ్మాపురం, గోపవరం, పాణ్యం మండలంలోని మద్దూరు, కొండా జూటూరు, కావలూరు తదితర గ్రామాల్లోని ఎస్సీ మహిళలకు పుట్టగొడుగుల సాగులో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పుట్టగొడుగులు పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాలు పొందడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచించారు. పెంపకమే కాకుండా వాటిని మార్కెటింగ్ చేసుకోవడానికి పాటించాల్సిన అనువైన విధానాలను వివరించారు. మంచి అవగాహన పెంచుకుంటేనే ఎలాంటి నష్టాలకు గురికాకుండా ఉంటారన్నారు. అనంతరం 30 మంది ఎస్సీ మహిళలకు న్యూట్రిషనల్ కిట్లు, బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ఏ డాక్టర్ ఎల్. విజయభాస్కర్, ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ ఫరీదా, కో ఇన్వెస్టిగేటర్ డాక్టర్ యం. గురువిరెడ్డి, టీచింగ్ అసోసియేట్ డాక్టర్ టి. గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహానందీశ్వరునికి పల్లకి ఉత్సవం.

**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. సోమవారం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువుదీర్చి, ఆలయ వేద పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో పల్లకి సేవ నిర్వహించారు. ఈ పల్లకి ఉత్సవ కార్యక్రమంలో భక్తులు పాల్గొని, స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.



# ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలో భారీగా మద్యం అమ్మకాలు

**తరచూ పట్టుబడుతున్న మద్యం విక్రయదారులు**

**శ్రీశైలం ఆర్టీసీ బస్సు పార్కింగ్ ఏరియాలో మద్యం అమ్ముతూ పట్టుబడ్డ ఇద్దరు వ్యక్తులు**

**తనిఖీలలో భాగంగా ఆర్టిసి బస్సు పార్కింగ్ ఏరియాలో మద్యం అమ్ముతున్న ఇద్దరి వ్యక్తుల దగ్గర 98 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్న శ్రీశైలం పోలీసులు**

**మద్యం అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసిన శ్రీశైలం పోలీసులు**

పల్లె వెలుగు శ్రీశైలం.... నంద్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో భారీగా మద్యం పట్టివేత,శ్రీశైలం పోలీసులు కేసులు నమోదు చేసిన పట్టించుకోని మద్యం విక్రదారులు,మద్యం అమ్ముతూ పట్టుబడుతున్న మద్యం అమ్మే విక్రయదారులు,శ్రీశైలం ఆర్టీసీ బస్ పార్కింగ్ ఏరియాలో మద్యం అమ్ముతూ పట్టుబడ్డ ఇద్దరు వ్యక్తులు నుండి 98 మద్యం బాటిల్ స్వాధీనం చేసుకున్న శ్రీశైలం పోలీసులు,శ్రీశైలం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు మరియు సిబ్బంది తనిఖీలలో భాగంగా ఆర్టీసీ బస్సు పార్కింగ్ ఏరియాలో మద్యం అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు వారి వద్ద నుండి 98 మద్యం బాటిలను స్వాధీనం చేసుకున్నారు మద్యం అమ్ముతున్న మొటీరం మరియు బుజ్జి వారిపై కేసు నమోదు చేశారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధనలను అనుసరించి క్షేత్రంలో ఎటువంటి మత్తు




పానీయాలను తీసుకురావడం విక్రయించడం వంటి వాటిపై ఉక్కు పాదం మోపుతామని క్షేత్రం పవిత్రతకు భంగం వాటిలితే చట్టరీత్యా వారిని శిక్షిస్తామని సిఐ ప్రసాదరావు హెచ్చరికలు జారీ చేశారు....

## తల్లికి వందనం డబ్బులు పడిన సందర్భంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు కి విద్య శాఖ మంత్రికి నారా లోకేష్ కి మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ మాధవరావు ఆధ్వర్యంలో విద్యార్థులు తల్లిదండ్రులు పాలాభిషేకం,,,,,



నందవరం పల్లె వెలుగు జూన్ 16 ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలంలో నందవరం గ్రామంలో మహిళలు కలిసి తల్లికి వందనం డబ్బులు ఖాతాలో జమ కావడంతో హర్షాతిరేకాలతో దేశాయి మాధవరావు ఆధ్వర్యంలో చంద్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి విద్యాశాఖ మంత్రి లోకేష్ కి పాలాభిషేకం విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థులు పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవ స్వామి, టిడిపి నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు



## వెంకటాపూర్ ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న చల్ల రాజు ను మర్యాదపూర్వకం గా కలిసిన ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి.




ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 16 (పల్లె వెలుగు న్యూస్) వెంకటాపూర్ (రామప్ప) వెంకటాపూర్ మండల కేంద్రంలో నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ చల్ల రాజు నీ మర్యాదపూర్వకంగా కలిసి వారికి పులేబోకు అందించి శాలువ తో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ చైర్మన్ అల్లాడి రాజేశ్వరరావు బిసి సెల్ మండల అధ్యక్షుడు బూస సాంబయ్య .చీకుర్తి రమేష్ .కూరెళ్ళ సాంబయ్య. అల్లేపు మొగిలి .యూత్ నాయకులు రెడ్డి శ్రీధర్. అలువాల రంజిత్. జంగిలీ రాజ్ కుమార్. మంద సురేష్. తదితరులు పాల్గొన్నారు ..




## ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలి: అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



భూపాలపల్లి జూన్ 16 పల్లె వెలుగు ప్రతినిధి: ప్రజాభవన్, హైదరాబాద్ అలాగే సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందరరేగా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను కూలం కషంగా పరిశీలించి, పెండింగ్ ఉంచకుండా, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజాభవన్ హైదరాబాద్ నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి మూడు రోజులలో పరిష్కారం చూపాలని,తదుపరి నివేదికలు అందచేయాలని ఆదేశించారు.ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యలు నిమిత్తం ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో 53 దరఖాస్తులు వచ్చాయని వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజావాణి ప్రధాన ఉద్దేశం ప్రజల ఫిర్యాదులను స్వీకరించి త్వరితగతిన పరిష్కారం చేయడమేనని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ,ఆర్డిఓ రవి,అన్ని శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన నీలం మధు ముదిరాజ్.. ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని శాలువాలతో సత్కరించుకున్న ఇరువురు..



హైదరాబాద్ జూన్ 16 పల్లె వెలుగు ప్రతినిధి: నూతన మంత్రిగా ఇటీవల ప్రమాణస్వీకారం చేసిన పశుసంవర్ధక, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని నీలం మధు ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించనున్న సందరరేగా హైదరాబాద్ ఆరామ్ గార్ లోనీ మంత్రి నివాసంలో ఆయనను కలిసి పూల బొకే అందించి శాలువాతో సత్కరించారు.

ఈ సందరరేగా నీలం మధుని మంత్రి ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని ఆలింగనం చేసుకుని సాదరంగా ఆహ్వానించి ఇరువురు శాలువలతో సత్కరించుకున్నారు, ఈ సందరరేగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయాన్ని అమలు చేస్తూ అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి అందరం కలిసికట్టుగా పనిచేస్తూ మన వర్గాల సమస్యలు,ఆర్థికాభివృద్ధి, రాజకీయ అవకాశాలకు కృషి చేద్దామని చర్చించుకున్నారు.



## ఘనంగా ఆర్మీ జవాన్ ను సన్మానించిన పాత్రికేయులు

కేసముద్రం, జూన్ 16 పల్లె వెలుగు ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన్న ఆర్మీ జవాన్ కు టియుడబ్ల్యూజె హెచ్ 143 యూనియన్ ఆధ్వర్యంలో సోమ వారం ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా యూనియన్ మండల అధ్యక్షుడు ఎసల్ల సత్యనారాయణ మాట్లాడుతూ కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ జెనిగల మురళి ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్లో పాల్గొన్నాడని తెలిపారు. దాయాది దేశానికి భారత సైన్యం సత్తా చూపిందన్నారు. ఆపరేషన్ సింధూర్ తో ఉగ్ర స్థావరాలను పేల్చి విజయకేతనం ఎగురవేశారని కొనియాడారు.

## అక్రమార్కుల నుండి ప్రభుత్వ భూములను కాపాడండి. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి.



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలంలోని అక్రమార్కుల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను అధికారులు స్వాధీనం చేసుకుని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ డిమాండ్ చేశారు. సోమవారం బుక్కాపురం గ్రామంలో మండల సిపిఐ కార్యదర్శి ఆర్ సామెల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. మహానంది మండలంలోని గ్రామాల్లో ప్రభుత్వ భూములను పార్టీ అధికారంలో ఉంటే, ఆ పార్టీ నాయకులు ప్రభుత్వ భూములను కబ్జా చేశారని తెలిపారు. ఆ ప్రభుత్వ భూములను అధికారులు స్వాధీనం చేసుకొని, ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇవ్వాలని, లేనిపక్షంలో ప్రజా ఉద్యమాల ద్వారా ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకొని, పేద ప్రజలకు పంచుతామని తెలిపారు.కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలంటూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలల్లో భాగంగా, గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు.ఏడాది గడుస్తున్న అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి తుపాకుల వెంకటేశ్వర్లు,లక్ష్మయ్య, ఆంజనేయులు, రాజేశ్వరయ్య, ఆటో బాషా,గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం ప్రాజెక్టులో డ్రోన్ తో నిఘా రెండవ పట్టణ -సి.ఐ చంద్రబాబు



పల్లె వెలుగు శ్రీశైలం ప్రాజెక్ట్.... శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా సున్నిపెంటలో డ్రోన్ తో ఏర్పాటు చేసినట్లు రెండవ పట్టణ సీ.ఐ చంద్రబాబు తెలిపారు. నంద్యాల జిల్లా ఎస్పీ అది రాజ్ సింగ్ రానా ఆదేశాలతో ఆత్మకూరు డి.ఎస్పి సూచనల మేరకు..శ్రీశైలం సర్కిల్లోని పోలీస్ సిబ్బందికి డ్రోన్ పై మూడు రోజులు పాటు శిక్షణను ఇవ్వనున్నారు.ఈ సందరరేగా సిఐ మాట్లాడుతూ..డ్రోన్ ద్వారా సంఘ విద్రోహ చర్యలకు అడ్డుకట్ట వేస్తామన్నారు.బహిరంగంగా మద్యం సేవించడం పేకాట తదితరాలపై ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు చేపడతామన్నారు.




## అధిక ఫీజులు వసూలు చేస్తున్నా కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి -ఆర్ పి ఎస్ ఎఫ్ నాయకులు

**ఎమ్ఆర్ఓ కి వినతి**

**ఆర్పీ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది**



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 16 ఎమ్మిగనూరులో ఉన్న ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలలో ప్రభుత్వం నిబంధనలు పాటించకుండా అధిక ఫీజులు మరియు డొనేషన్లు వసూలు చేస్తు విద్యార్థుల తల్లితండ్రులు నుంచి నిలువు దోపిడీ చేస్తున్నారు అని, రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీఐ (ఉచిత నిర్బంధ విద్య )ద్వారా 25% అడ్మిషన్స్ కేటాయించలి అని జీవో ఇవ్వగా ఎమ్మిగనూరు లో కొన్ని పాఠశాలలు అడ్మిషన్స్ తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈ విషయం పై విద్య శాఖ అధికారులుకీ తెలిపిన కూడా వారు మాకు ఎటువంటి సంబంధం లేనట్టు వ్యవహరిస్తున్నారని వారు అన్నారు. కావున ఇప్పటికి అయినా అధికారులు స్పందించి ప్రభుత్వం నిబంధనలు పాటించని పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకొని సిజ్ చేయాలి అని అన్నారు. అనంతరం ఎమ్ఆర్ఓ సానుకూలంగా స్పందించి అటువంటి పాఠశాలలకు నోటీసులు పంపిస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కలంభాష, ఉదయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## ఫలిస్తున్న ప్రభుత్వ బడిబాట కార్యక్రమం.

**ఎంపీపీఎస్ కల్వల లో భారీగా విద్యార్థుల ప్రవేశాలు.**

కేసముద్రం, జూన్ 16 పల్లె వెలుగు:ఏప్రిల్ 18నుండి 23 వరకు, అలాగే జూన్ 1 నుండి 11 వరకు ఎంపీపీఎస్ కల్వల ఉపాధ్యాయులు నిర్వహించిన బడిబాట కార్యక్రమం ద్వారా సతాలితాలు వస్తున్నాయని ప్రధానోపాధ్యాయులు కల్లెం వీరారెడ్డి అన్నారు. కల్వల గ్రామంలోనే కాకుండా చుట్టు పక్కల తండాలైన ధరావత్ తండా, భాగ్య నాయక్ తండ, బావాజీ తండా, వనాలకుంట తండాలు, అమీనాపురం బీసీ కాలనీ, హనుమంతరావు కాలనీ లలో బడిబాట నిర్వహించారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన మూడు రోజుల్లో దాదాపుగా 65 అడ్మిషన్లు వచ్చాయని, అడ్మిషన్లలో గ్రామ పెద్దలు, వీఆర్ఏ, నవోదయ గెస్ట్ లెక్చరర్ ల పిల్లలు, కల్వల గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు షేక్ సయ్యద్ తన కుమార్తెను కూడా పాఠశాలలో సోమవారం అడ్మిషన్ చేయించినట్లు వీరారెడ్డి తెలిపారు.

# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన





**- ప్రతీ పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమన్న ఎమ్మెల్యే జీఎస్సార్..**

**- భావితరాలకు సూర్తీ ప్రదాత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్..**

**- అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణ**

**- పలు గ్రామాల్లో జీపీ బిల్డింగ్స్, అంగన్వాడీ బిల్డింగ్, సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు పనులకు శంకుస్థాపనలు**

**- ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన, లబ్దిదారులకు మంజూరీ పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..**

**భూపాలపల్లి జూన్ 16 పల్లె వెలుగు ప్రతినిధి:** పేదలకు అండగా సీఎం రేవంత్ రెడ్డి నేత ృత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.సోమవారం కొత్తపల్లిగోరి మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే విస్త ృతంగా పర్యటించారు.కొత్తపల్లిగోరి మండల కేంద్రంతో పాటు సుల్తాన్ పూర్, వెంకటేశ్వర్లపల్లి, కోనరావుపేట, కొత్తపల్లి(కే), నిజాంపల్లి, రాజక్కపల్లి, చిన్నకోడెపాక గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరీ పత్రాలను జిల్లా అదనపు కలెక్టర్, జడ్పీ సీఈవో విజయలక్ష్మీ, జిల్లా హౌసింగ్ పీడీ లోకీలాల్, ఎంపీడీఓ, ఎమ్మార్వో లతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై మంజూరీ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా వేంకటేశ్వర్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుడైన పాలకుర్తి తిరుపతి – స్వప్న ల ఇంటి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే టెంకాయ కొట్టి, మట్టి తీసి నిర్మాణ పనులను మొదలుపెట్టారు. అనంతరం సుల్తాన్ పూర్, కొత్తపల్లి(కే) గ్రామాలల్లో ఉపాధి హామీ నిధులతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. రాజక్కపల్లి, చిన్నకోడెపాక గ్రామాలల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కొత్తపల్లిగోరి లో అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన బాగుంటుందన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, లంచాలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పార్టీలకు అతీతంగా పేద, నిరుపేదలకు మొదటి విడతలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.

**భావితరాలకు సూర్తీ ప్రదాత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్..** కొత్తపల్లిగోరి మండల పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మండల కేంద్రంలో డీయంఎఫ్టి నిధులు రూ. 5 లక్షలతో ఏర్పాటు చేసిన భారత రాజ్యంగ నిర్మాణ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...భావితరాలకు సూర్తీ ప్రదాత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే అన్నారు. మన దేశాన్ని రాచరికం నుంచి ప్రజాస్వామ్య దేశంగా మనుగడ సాగించడానికి అంబేద్కర్ రాత్రింబవళ్లు నిద్రాహారాలు మాని ప్రజలకు రాజ్యాంగాన్ని రూపొందించారని పేర్కొన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమమైందని ప్రజాస్వామ్య దేశంగా భారత్ పరిఢవిల్లుతోందని, అణగారిన వర్గాలకు హక్కులు కల్పించిన ప్రదాత అంబేద్కర్ అని కొనియాడారు. ఈ అన్ని కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామస్తులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించిన వొడితల ప్రణవ్.





**పెద్దపాపయ్యపల్లి గ్రామంలో లబ్దిదారుల సంతోషం**

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రణవ్..**

**ధర్మరాజ్ పల్లి గ్రామంలో లబ్ధిదారుల సంతోషం,భావోద్వేగం**

**ప్రతీ గడపకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు..**

**హుజురాబాద్ 16 పల్లె వెలుగు ప్రతినిధి:** పదేళ్ల తర్వాత గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదింటి సొంతింటి కలను నెరవేరుస్తున్నామని,అది కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం హుజురాబాద్ మండల పరిధిలోని పెద్దపాపయ్యపల్లి గ్రామంలో 27 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా 20 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేశారు.ధర్మరాజ్ పల్లిలో పైలెట్ ప్రాజెక్టుగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను స్వయంగా గ్రామస్తుల తో కలిసి పరిశీలించారు.ఇళ్లను పరిశీలిస్తున్న క్రమంలో మహిళ లబ్ధిదారులు ఒకింత భావోద్వేగానికి గురయ్యారు.పదేళ్లుగా గుడిసేలో నివసిస్తూ వర్షాకాలంలో అనేక ఇబ్బందులు పడ్డామని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత సంతోషంగా ఉందని లబ్ధిదారులు అంటున్నారు.

**వొడితల ప్రణవ్ ఆపద్బాంధవుడు** గతంలో పెద్దపాపయ్యపల్లి గ్రామంలో గుండేటి సరిత అనే మహిళ ఇళ్లు అకాల వర్షానికి కూలగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని మాటఇవ్వగా ఇచ్చిన మాట ప్రకారం పట్టాను ఆ కుటుంబానికి అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ను విమర్శించే నైతిక అర్హత బి.ఆర్.ఎస్ పార్టీ కి లేదు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని గ్రామానికి 98 ఇళ్లు మంజూరు చేసి రెండవ విడత డబ్బులు కూడా లబ్ధిదారుల ఖాతాలో జమ చేశామని ఇది కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారి పట్ల ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు పదేళ్లుగా ఒక్క ఇళ్లు కూడా ఇవ్వని వారు ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని అన్నారు.భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ప్రవేశపెట్టే ఏ పథకం అయినా ప్రజలకు చేరువలో తీసుకొస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల నాయకులు,గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.



## ఐటీఐ అడ్వాన్స్డ్ టెక్నాలజీ కోర్సుల అడ్మిషన్ల పోస్టర్ ఆవిష్కరణ : అదనపు కలెక్టర్



**భూపాలపల్లి జూన్ 16 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ భూపాలపల్లి మరియు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏటీసీ ఆధ్వర్యంలో 2025-26/27 విద్యా సంవత్సరానికి సంబంధించి వివిధ నూతన కోర్సులను ప్రారంభించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.ఈ సందరరేగా ఐడి ఓసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఐటీఐ అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులకు సంబంధించిన అడ్మిషన్ల పోస్టర్స్ ఆవిష్కరించారు.ఈ సందరరేగా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులకు చక్కని అవకాశం అని ఐటీఐ లో ప్రవేశాలకు 10 వతరగతి ఉత్తీరు?లై అర్హత కలిగిన విద్యార్థిని విద్యార్థులు 2025 జూన్ 21వ తేదీలోగా %ట్ట్రజూం://ఱ్ఱ్.వశ్రీఖఅస్త్రుఖు.ప్ర్శజ.ఱఅ% వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేయవచ్చుఅని దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఆన్లైన్ పద్ధతిలో ఉంటుందనీ తెలిపారు. ఈ కోర్సుల కాలవ్యవధి 1 లేదా 2 సంవత్సరాలు ఉంటుందని అభ్యర్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసేటప్పుడు 10వ తరగతి మార్కులు, ఆధార్ కార్డు మరియు పాస్పోర్ట్ సైజు ఫోటోను అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు ప్రభుత్వ ఐటిఐ భూపాలపల్లి కార్యాలయాన్ని సంప్రదించవచ్చు అని మరిన్ని వివరాలకు సెల్ నెం 8985100563 స్పందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, ఐటీఐ ప్రిన్సిపల్ జమ్లనాయక్, ఆర్డిఓ రవి తదితరులు పాల్గొన్నారు

## 18న చిట్యాల మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్



**భూపాలపల్లి జూన్ 16 పల్లె వెలుగు ప్రతినిధి:** చిట్యాల మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపికలు బుధవారం 18వ తేదీన చిట్యాల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నామని మండల విద్యాధికారి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక కన్వీనర్ కొడెపాక రఘుపతి తెలిపారు.ఈ సందరరేగా అతను మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న హకీంపేట, కరీంనగర్, అదిలాబాద్ క్రీడా పాఠశాలలు చిట్యాల మండలంలో ఉన్న బాల బాలికలు క్రీడా పాఠశాలలో 4వ తరగతి అడ్మిషన్ కొరకు 1 - 9 - 2016 నుండి 31 - 08 - 2017 మధ్యలో జన్మించిన బాల బాలికలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న క్రీడా పాఠశాలలలో అడ్మిషన్ కొరకు చిట్యాల ఉన్నత పాఠశాలలో బుధవారం రోజున ఉదయం 9 గంటలకు ఎంపికలు జరుగుతాయని తెలపడం జరిగింది.ఇది క్రీడల్లో రాణించాలనుకునే వారికి ఒక సువర? అవకాశంగా తీసుకోవాలని మాట్లాడడం జరిగింది.ఈ క్రీడా పాఠశాలల అడ్మిషన్ల ఎంపికలో షటిల్ రన్, మెడిసిన్ బాల్, వర్టికల్ జంప్, 800 మీటర్ల పరుగు, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, ఎత్తు మరియు బరువు విభాగాలలో పరీక్షలు నిర్వహించి ఎంపికలు చేస్తామని ఈ మండల స్థాయి క్రీడా పాఠశాలల ఎంపికల కోఆర్డినేటర్ సూదం సాంబమూర్తి ఫిజికల్ డైరెక్టర్ మాట్లాడడం జరిగింది.ఈ ఎంపికల్లో పాల్గొనే విద్యార్థులు జనన ధ్రువీకరణ పత్రాలు స్టడీ సర్టిఫికెట్లు తీసుక రావాలి వివరాల కొరకు 9966992295 నెంబర్ లో సంప్రదించాలన్నారు..

## శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి వారికి వెండి గొడుగులు, ధనస్సు,విల్లు కొరకు నగదు అందజేత



**భూపాలపల్లి జూన్ 16 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ కార్యక్రమం అనంతరం గణపురం వాస్తవ్యులు రాచర్ల సరోజన ఆనందం దంపతులు శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి వారికి వెండి గొడుగులు వెండి ధనస్సు విల్లు తయారీ కొరకు రూ.40,000 నగదు ను ఆలయ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కి అందజేశారు.ఈ సందర్భంగా రాచర్ల ఆనందం మాట్లాడుతూ మన గణపురం గ్రామంలోని రామాలయం ఎంతో అదుతేంగా అభివ ృద్ధి చెందుతుందని ఆ అభివ ృద్ధిలో భాగంగా నా వంతుగా శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి వారికి వెండి గొడుగులు,విల్లు,ధనస్సును అందజేయటం నా అద ృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కమిటీ, సభ్యులు మూల శ్రీనివాస్ గౌడ్, బండారు శంకర్, బటిక స్వామి, మాదాస్ అర్జున్, బూర రాజగోపాల్, మాదాస్ మొగిలి,దయ్యాల భద్రయ్య, పాండవుల భద్రయ్య, ఉయ్యాల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యా సంస్థల్లో 50% ఫీజు రాయితీని జిల్లా వర్కింగ్ జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్**

**కలక్టర్ ఆదేశాలతో సర్క్యులర్ జారీ చేసిన జిల్లా విద్యాధికారి**

**ఉత్తర్వుల కాపీని టీయూడబ్ల్యూజే %ు% 143 యూనియన్ కు అందజేసిన డీఈవో..**

**కీసర, జూన్ 16, పల్లెవెలుగు:** 2025 - 26 విద్యా సంవత్సరానికి గాను జర్నలిస్టుల పిల్లలు ప్రైవేట్ , ఎయిడెడ్ విద్యా సంస్థల్లో 50% ఫీజు రాయితీని సద్వినియోగం చేసుకోవాలని టీయూడబ్ల్యూజే (%ు%-143) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ ప్రధాన కార్యదర్శి ఉద్దండ వెంకట్ లు .కోరారు. సోమవారం కలక్టర్ కార్యాలయంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ ఆధ్వర్యంలో యూనియన్ నేతలు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది కలెక్టర్ స్పందించి సర్క్యులర్ జారీ చేయాలని డీఈఓ కు ఆదేశాలు జారీ చేశారు ఈ సందరరేగా జిల్లాఅధ్యక్షులు అమరేందర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ప్రైవేట్ పాఠశాలల నుండి 50 శాతం స్కూల్ ఫీజు రాయితీ కల్పిస్తున్నామని, ఈ ఏడాది కూడా జిల్లా కలెక్టర్ కు చేసిన ప్రాతినిధ్యం మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి ఉత్తర్వులు జారీ చేయడం పట్ల క ృతజ్ఞతలు తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని అన్ని ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్లకు సర్కులర్ ఉత్తలు జారీ చేయడమే గాక ఫీజు రాయితీ అమలుపరిచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు కోరారు. ఈ మేరకు ఉత్తర్వుల కాపీని జర్నలిస్టు ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు నాగేంద్ర బాబు,శ్రీరాములు ,కిషోర్,నవీన్ చారి,రఘు,అరుణ్,శ్రీధర్ ,బుచ్చిరెడ్డి మజీద్ తదితరులు...



### నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకటాపూర్ ఎస్సైని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు..

**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 16 ( పల్లె వెలుగు** న్యూస్) వెంకటాపూర్ (రామప్ప) నూతనంగా బాధ్యతలు చేపట్టినటువంటి వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి సాలువతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ములుగు జిల్లా కార్యదర్శి భూమాత రైతు సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు కాడపాక శ్యామ్ మాదిగ ఎం ఎస్ పి వెంకటాపూర్ మండల అధ్యక్షులు దోమ్మటి రమేష్ మాదిగ అంబేద్కర్ యువజన సంఘ నాయకులు మాజీ అధ్యక్షులు చంటి అనిల్ కుక్క అశోక్ గడ్డమీది సంపత్ గడ్డమీద భాస్కర్ గాజుల శ్రీనివాస్ గడ్డం రమేష్ గడ్డమీది రమేష్ తదితరులు పాల్గొన్నారు



## లంచం తీసుకుంటూ ఏసీబీ కి పట్టుబడ్డ డీఈవో

**ములుగు జూన్ 16 పల్లె వెలుగు ప్రతినిధి:** లంచం తీసుకుంటూ డీఈవో ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఈ సంఘటన ములుగు జిల్లాలో చోటు చేసుకుంది. డీఈఓ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడి చేసి ప్రభుత్వ ఉపాధ్యాయుని వద్ద లంచం తీసుకుంటుండగా జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణినితో పాటు కార్యాలయ ఉద్యోగి దిలీప్ను రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే..కన్నాయిగూడెం మండలానికి చెందిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు గత సంవత్సరం అనారోగ్యం కారణంగా సెలవు తీసుకున్నాడు.సెలవు తీసుకున్న అనంతరం విధుల్లో చేరిన ఉపాధ్యాయుడు సెలవు దినాలలో వేతనం బిల్లును మంజూరు చేయాలని డీఈఓను కోరడంతో రూ.25వేల లంచం డిమాండ్ చేశారు. దీంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయంలో డీఈఓతో పాటు కార్యాలయ ఉద్యోగికి రూ.20 వేలను ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కేసు నమోదు చేశారు.



# నేడు జిల్లాలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పర్యటన





## ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి జూన్ 16 పల్లె వెలుగు ప్రతినిధి**: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేడు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించనున్నందున సోమవారం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చెన్నాపూర్ లో ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారని తెలిపారు. ఉదయం 8 గంటలకు హైదరాబాదులోని బేగంపేట్ ఉన్న ప్రజా భవన్ నుంచి ప్రయాణమై ఉదయం 11 గంటలకు భూపాలపల్లి జిల్లా, రేగొండ మండలంలోని చెన్నాపూర్ గ్రామానికి చేరుకుంటారని తెలిపారు. అక్కడ అధికారులతో మరియు ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నారన్నారు. 11:10 – 11:40 గంటల మధ్య చెన్నాపూర్ గ్రామంలో నిర్మితమైన 33/11 కె.వి. ఉపస్టేషన్‌ను ప్రారంభిస్తారని,

అనంతరం 11:40 గంటలకు చెన్నాపూర్ నుంచి మంజూర్ కు ప్రయాణం అవుతారని అన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి 12:45 గంటల వరకు మంజూర్ నగర్, భూపాలపల్లి మండలం, నవాబుపేట, చిట్యాల మండలం, ధర్మారావుపేట, ఘనపూర్ మండలంలో నిర్మించనున్న విద్యుత్ సబ్ స్టేషన్లుకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. 12:45 -01:30 గంటల వరకు మంజూరు నగర్ లో జరిగే ప్రజాసభలో పాల్గొంటారని అన్నారు. అనంతరం భోజన విరామం ఉంటుందని 02:30 – 04:00 గంటల వరకు కెటీపీపీ గెస్ట్ హౌస్‌లో సింగరేణి ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించనున్నారని తెలిపారు. సాయంత్రం 4:00 గంటలకు జయశంకర్ భూపాలపల్లి నుండి ఖమ్మం జిల్లా ప్రయాణమవుతారని రాత్రి 7:30 గంటలకు ఖమ్మం చేరుకొని అక్కడ రాత్రి బస చేస్తారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి జిల్లాలో జరుగుతున్న విద్యుత్, పరిశ్రమల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించనున్నారని ఆయా శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆదేశించారు.





## ఫారెస్ట్ అధికారులు చేసిన దాడిని తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్ అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు..



**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 16 (పల్లె వెలుగు న్యూస్ )** ఈరోజు ఏటూరు నాగారం మండలంలోని చల్పాక గ్రామ శివారులో ఫారెస్ట్ అధికారులు మరియు పోలీస్ వారు కలిసి గిరిజనులపై చేసిన దాడిని తీవ్రంగా ఖండించిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉండడానికి గుడిసెలు వేసుకుంటున్న గిరిజనులపై మూకుమ్మడి ఆకస్మిత దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. గిరిజన మహిళలు అని చూడకుండా కనీస కనికరం లేకుండా విచక్షణ రహితంగా దాడులు చేయడం సరికాదని బాధితులకు తక్షణమే ఇండ్ల పట్టాలు ఇచ్చి ఇంద్రమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని వారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గ్రామీణ ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్యం



**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జూన్ 16( పల్లె వెలుగు న్యూస్) వెల్దండ** గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందుబాటులోకి తేవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం బైరాపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్ సింగల్ విండో డైరెక్టర్ మొత్తం వెంకటయ్య గౌడ్ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి మాజీ ఎంపీపీ జయప్రకాష్ జంగయ్య యాదవ్ రషీద్ పుల్లయ్య హరి కిషన్ జరుగును శీను రాజు యాదవ్ వైద్యులు పాల్గొన్నారు



## ఉమ్మడి ఘట్కేసర్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు.. వేణుగోపాల్ గౌడ్ ..

### రెండోసారిగా అధ్యక్షుడిగా టెన్ టీవీ వేణుగోపాల్, ఉపాధ్యక్షుడిగా వి6 భూపాల్, ప్రధాన కార్యదర్శిగా రాధాకృష్ణ స్టార్ 9 న్యూస్ ..



**ఘట్కేసర్. జూన్.16 పల్లె వెలుగు** మేడ్చల్ జిల్లా ఘాట్కేసర్ మండలం ఎలక్ట్రానిక్ మీడియా కమిటిని ఎన్నుకున్నారు పలువురు సీనియర్ జర్నలిస్టులు, ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షులు టెన్ టీవీ వేణుగోపాల్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం,సమాజ శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తామని వారు అన్నారు. అందరూ ఐకమత్యంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన స్టార్ 9 న్యూస్ రాధాకృష? మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పరిరక్షణ మరియు జర్నలిస్టుల పై దాడులు అరికట్టేందుకు జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు, ఇళ్ల పట్టాల మంజూరు కోసం కృషి చేస్తానని అన్నారు .. అధ్యక్షుడిగా టెన్ టీవీ వేణు గోపాల్, ఉపాధ్యక్షుడిగా వి6 భూపాల్, ప్రధాన కార్యదర్శిగా రాధాకృష? స్టార్ 9 న్యూస్, సంయుక్త కార్యదర్శిగా బిగ్ టీవీ వెంకట్ రెడ్డి, కోశాధికారిగా సాక్షి టీవీ రవీందర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎన్ టివి రామ్ చందర్, టీ న్యూస్ రాకేష్, హెచ్.ఎం.టీ.వి కరుణాకర్ గౌడ్, స్వతంత్ర టీవీ రాజు గౌడ్, జీ తెలుగు న్యూస్ జీవన్ గౌడ్, సలహాదారులుగా రాజ్ న్యూస్ సతీష్, 99 టీవీ వెంకట్ గౌడ్, అర్.టీవీ రమేష్, ముఖ్య సలహాదారులుగా ఐ న్యూస్ సంతోష్, కార్యవర్గ సభ్యులుగా కార్తీక్,సుందర్,సన్నీ,సుమన్ ఎన్నికయ్యారు ..

## ఇందారం చౌరస్తాలో కాక వెంకటస్వామి విగ్రహం అధికారికంగా ఏర్పాటు చేయాలి.

### యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి తోకల సురేష్ యాదవ్ డిమాండ్.



**మంచిర్యాల బ్యూరో జూన్ 16, పల్లె వెలుగు** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని నస్పూర్ లో గల సమీకృత కలెక్టరేట్ భవనంలో జిల్లా కలెక్టర్ కి యూత్ కాంగ్రెస్ మంచిర్యాల జిల్లా కార్యదర్శి తోకల సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో దివంగత మాజీ కేంద్ర మంత్రివర్యులు కాక వెంకటస్వామి కి సముచిత గౌరవం చేకూరేలా ఇందారం చౌరస్తాలో (కాక విగ్రహం )పెట్టి (కాకా చౌక్ )గా నామకరణం చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తోకల సురేష్ యాదవ్ మాట్లాడుతూ....... బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి స్వర్గీయ మాజీ కేంద్ర మంత్రివర్యులు గడ్డం వెంకటస్వామి కాకా వారి వల్లనే ఈరోజు నిరుపేదలకు రేషన్ కార్డులు వచ్చి రేషన్ తీసుకోవడం జరుగుతుందనీ, అలాగే కార్మికులకు పెన్షన్ తీసుకుంటున్నారంటే దానికి కారణం కేవలం కాకా గారేనని, అలాగే ఒకప్పుడు నష్టాలలో ఉన్న సింగరేణిని కేంద్రం నుంచి నిధులు తెప్పించి సింగరేణి అప్పులు తీర్చి లాభాల బాటలో పయనింప చేయడానికి కృషిచేసిన కాక కేవలం కార్మికులు సంతోషంగా ఉండడానికి గల కారణం కాక వెంకట స్వామి యే అని కొనియాడారు. అందుకే మంచిర్యాల జిల్లా ముఖ ద్వారం అయినా ఇందారం చౌరస్తాకి కాక వెంకటస్వామి విగ్రహం పెట్టి, కాకా చౌక్ గా నామకరణం చేయాలని వారు డిమాండ్ చేశారు. కలెక్టర్ కుమార్ దీపక్ స్పందించి నామకరం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు..

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం..ప్రణవ్..



**హుజురాబాద్ జూన్ 16 పల్లె వెలుగు ప్రతినిధి**: దేశంలో రైతుల కోసం ఏ ప్రభుత్వం చేయనటువంటి సంక్షేమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం కమలాపూర్ మండల పరిధిలోని వంగపల్లి,గూడూరు గ్రామాల్లోనీ రైతు వేదికలో ముఖ్యమంత్రి,మంత్రుల వీడియో కానారేన్స్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న తొమ్మిది రోజుల్లో రైతుభరోసా నిధులను పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేపడుతుందని ఇవి రైతుల పెట్టుబడి సహాయానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. వ్యవసాయ రంగంలో దేశంలోనే తెలంగాణ ఆదర్శవంతంగా తయారైందని కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతు ప్రభుత్వమని అన్నారు. రైతు భరోసా,సన్న వడ్లకు బోనస్ ఇస్తూ రైతులకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ తౌటం ఝూన్సీ,డైరెక్టర్లు,మండల స్థాయి నాయకులు,సీనియర్ నాయకులు,రైతులు పాల్గొన్నారు.



## ఆపదలో సీఎం సహాయనిధి ఆపద్భాందవునిలా ఆదుకుంటుంది

### – ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి జూన్ 16 పల్లె వెలుగు ప్రతినిధి:** ఆపదలో సీఎం సహాయనిధి ఆపదారేదవునిలా ఆదుకుంటుందని భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం రేగొండ మరియు కొత్తపల్లిగోరి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 34 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రూ.11,88,500 విలువైన చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇతర అధికారులతో కలిసి దమ్మన్నపేట గ్రామంలోని రైతు వేదికలో అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రజాప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. మానవతాద ృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ప్రైవేటు, కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరగా నిలుస్తుందన్నారు. బాధితులకు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను తప్పక సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు ఉన్నారు.



## సొంత డబ్బులతో డ్రైనేజీ పనులకు శ్రీకారం

### జెడ్పిటిసి దశరథ్ నాయక్

**పల్లె వెలుగు న్యూస్ ( కడ్తాల్ ):** కడ్తాల్ మండలంలోని మక్తమాదారం గ్రామంలో సొంత డబ్బులతో 100 మీటర్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల శ్రీకారం చుట్టిన గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ను, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ అభినందించారు. తన సొంత డబ్బులతో గ్రామానికి చేస్తున్న సేవలను ఎంతో సంతోషకరమైన అన్నారు. ఈ సందర్భంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను దశరథ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. కోట్ల ఆస్తి ఉన్న గ్రామం కోసం రూపాయ ఖర్చు పెట్టని వారు ఎందరో ఉన్నారని తనకు ఉన్నదాంట్లో గ్రామాన్ని అభివృద్ధి చేయడం కోసం తన కొంత సేవలు అందిస్తున్న శ్రీనివాస్ గౌడ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సులోచన సాయిలు, రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మంజుల, చంద్రమౌళి, మాజీ ఉపసర్పంచ్ గణేష్, వార్డు సభ్యులు మహేందర్ గౌడ్, జనీల్, కుమార్, యాదగిరి, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు కృష?య్య, చందు, మల్లేష్, సాయిలు, నరేష్, జంగయ్య, రాజేందర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.





## బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో భాజపా లో చేరికలు



**కీసర, జూన్ 16, పల్లెవెలుగు:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భాజపా లో చేరుతున్నారని కీసర మండల భాజపా అధ్యక్షుడు కోల బాలరాజు యాదవ్ అన్నాడు. కీసర మండల కేంద్రంలో సోమవారం భాజపా అధ్యక్షుడు కోల బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో కీసర దాయరకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బాలరాజు యాదవ్.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపి లో చేరుతున్నారని అన్నారు. అనంతరం 192వ బూత్ అధ్యక్షునిగా పాపయ్య యాదవ్ ను నియమించారు. ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, రాగుల అశోక్ ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శులు నల్ల వెంకట్ రెడ్డి, అబ్రబోయిన నాగరాజ్, కొండల్ రెడ్డి, శివరామకృష?, శివకుమార్, సుధాకర్ రెడ్డి, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# మా సర్టిఫికెట్లు మాకు ఇప్పించండి.



## ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థుల ఆవేదన. మంచిర్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన విద్యార్థిని, విద్యార్థులు విద్యార్థి సంఘ నాయకులు.

**మంచిర్యాల బ్యూరో జూన్ 16, పల్లె వెలుగు** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు ప్రాంగణంలో గల ప్రతిభ ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలలో 2025 సంవత్సరం విద్యార్థులు ఇంటర్మీడియట్ పూర్తిచేసుకుని కళాశాలలో సర్టిఫికెట్ల కోసం వెళితే కళాశాల మూసివేసి తాళాలతో ఉండడం, అదేవిధంగా యాజమాన్యాలకి చరవాణి ద్వారా సంప్రదించగా యాజమాన్యాల చరవాణీలు స్విచ్ ఆఫ్ రావడంతో కళాశాల ప్రాంగణంలో గేటుకు ఎవరూ కూడా అనుమతి లేకుండా ప్రవేశించకూడదు, ప్రవేశించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, కొత్తగా బిల్లింగ్ కొనుక్కున్న కొంతమంది ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం పలు అనుమానాలకు తావిస్తున్నది. దాంతో విద్యార్థులమైన మేము ఎవరికి చెప్పాలో తెలియక సతమతం అవుతున్న సందరరేలో విద్యార్థి సంఘాల నాయకులను సంప్రదించి వారితో కలిసి ఈరోజు మంచిర్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కార్యాలయానికి వెళ్లి జరిగిన విషయం అంతా కూడా విద్యాశాఖ అధికారి కి వివరించడం జరిగింది. విద్యార్థి సంఘల నాయకులు చరవాణి ద్వారా సంభాషించడం, యజమాన్యం స్పందించకపోవడంతో, ఇంటర్మీడియట్ అధికారి కార్యాలయంలో విద్యార్థులుగా మేము, విద్యార్థి సంఘ నాయకులతో కలిసి ఫిర్యాదు చేశామన్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ....విద్యార్థులమైన మాకు మా చదువుకు సంబంధించినటువంటి సర్టిఫికెట్లు ఇప్పించి న్యాయం చేయగలరని విద్య శాఖ అధికారులకు మొరపెట్టుకున్నట్లు తెలిపారు. లేనియెడల విద్యార్థులకు అన్యాయం జరిగితే మంచిర్యాల జిల్లా కేంద్రంలో పలు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో చేరాల వంశీ జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పూరెళ్ళ నితీష్ జాతీయ బీ.సీ విద్యార్థి సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు, ప్రతిభ కళాశాల విద్యార్థులు గాయత్రి, అభిజ్ఞ, దివ్య, మాధురి, అక్షయ, కిరణ్మయి, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.


విషయం: మా సర్టిఫికెట్స్ మాకు ఇప్పించి న్యాయం చెయగలరని కోరుచున్నాము

సార్

# వాడపల్లి క్షేత్రంలో యోగాంధ్ర

## పాల్గొన్న కోనసీమ కలెక్టర్ మహేష్‌కుమార్, కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు, ఆధ్యాత్మిక ఉపన్యాసాలు

ల్ల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీనివాస ప్రాంగణంలోని జిల్లా స్థాయి ఫ్యామిలీ యోగాంధ్ర కార్యక్ర మాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. యోగా సాధనపై ప్రజలకు అవగాహన కల్పించారు. యోగా సాధన ద్వారా సంపూర? ఆరోగ్యం ప్రశాంత జీవనశైలిని పొందవచ్చని జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. యోగా భారతదేశ వారసత్వ సంపదగా అభివరి?ంచారు. ఆధునిక జీవనశైలిలో అనేక రుగ్మతలతో బాధపడుతున్న తరుణంలో యోగా ప్రాణాపాయ సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చ న్నారు. మూడు తరాలకు చెందిన సంతతి ఈ కార్యక్రమంలో పాల్గొనడం గర్వకారణమన్నారు. ఆహ్లాదకరమైన వాతవరణమైన వాడపల్లి పుణ్యక్షేత్రంలో యోగా సాధన చేయడం ఏర్పాట్లు తదితర అంశాలపై నిర్వాహకులను అభినందించారు. సాంస్క ృతిక ప్రదర్శనలు, ఆధ్యాత్మిక ఉపన్యాసాలు, ఆయుష్ వైద్యుల పర్యవేక్షణలో ఓం శాంతి యోగా గురువులు ప్రదర్శన చేయించిన యోగా సనాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా రెవె న్యూ అధికారి బీఎల్.రాజకుమారి, ఆలయ ఉపకమిషనరు నల్లం సూర్యచక్రదరరావు, ఆర్డీవో పి.శ్రీకర్, తహశీల్దార్ రాజేశ్వరరావు, ఎంపీడీవో వెంకటరామన్, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# బీజేపీలోకి వస్తే ఆహ్వానిస్తాం




ఎవరైనా బీజేపీ సిద్ధాంతాలు, క్రమశిక్షణకు లోబడి పనిచేయడానికి సిద్ధంగా ఉంటే వారిని పార్టీలోకి ఆహ్వానిస్తాం అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు,రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేశారు. రాజమహేంద్రవరం జేఎన్ రోడ్డులోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాలులో ప్రధాని మోదీ 11 ఏళ్ల పాలనపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను సోమవారం సాయంత్రం ప్రారంభించి మాట్లాడా రు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోలవరం ప్రా జెక్టు, రాజధాని అమరావతి పనుల్లో కదలిక మొదలైందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్ స్వప్నానికి వికసిత్ ఆంధ్రప్రదేశ్ భాగం కావాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఆంధ్రరాష్ట్రాన్ని అన్ని విధాలా అభివ ృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం క ృతనిశ్చయంతో ఉందన్నారు. అమరావతి రాజధాని కోసం ప్రపంచబ్యాంకు ద్వారా రూ.15 వేల కోట్లు, హడ్కో ద్వారా రూ.11 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం సమకూర్చడం జరిగిందన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అసత్యమన్నారు. లాభాల్లోకి తేవడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. సౌత్‌కోస్టల్ రైల్వే డివిజన్ వైజాగ్ హబ్‌గా త్వరలో ఏర్పాటు కానుందన్నారు. భద్రాచలం-కొవ్వూరు 151 కిలోమీటర్ల రైల్వేలైను ఇప్పటికే మంజూరైందని, దువ్వాడ - రాజమహేంద్రవరం రైల్వే లైను డబ్లింగ్ చేపట్టడం జరిగిందన్నారు. రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్టు నుంచి కాశీ, బెనారస్, రాజస్థాన్ తదితర ప్రాంతాలకు విమాన సర్వీసులు నడపాలంటూ ఇచ్చిన ప్రతిపాదనలు పరిశీలిస్తున్నామని అధికారులు చెప్పారన్నారు. ప్రస్తుతం తాను కామన్వెల్త్ ఉమెన్ పార్లమెంట్ ఇండియన్ ఛాప్టర్‌కు చైర్మన్‌గా, ఉమెన్ ఎంపవర్‌మెంట్ కమిటీ సభ్యురాలిగా ఉన్నానని వెల్లడించారు. ఇటు రాజమహేంద్ర వరం పార్లమెంట్ చూసుకుంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా ఆ బాధ్య తలు కూడా నిర్వర్తిస్తున్నానన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యాలను నిర్దేశించుకోవడం ద్వారా రాష్ట్రాలు, జిల్లాలు, నగరాలు, పట్టణాలు, గ్రామాలు సమగ్ర అభివ ృద్ధి సాధించాలన్న ఉద్దేశంతోనే ప్రధాని మోదీ పాలన చేస్తున్నారన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా మన జవాన్ల శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పామన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ రాష్ట్రానికి కేంద్రం సంపూర? మద్దతు ఇస్తుందన్నారు. కేంద్రం ప్రతిపాదించిన నదుల అనుసంధానాన్ని సీఎం చంద్రబాబు అ ందిపుచ్చుకున్నారన్నారు.సమావేశంలో జీఎస్ఎల్ హాస్పటల్స్ అధినేత డాక్టర్ గన్ని భాస్కరరావు, సాయి హాస్పటల్స్ అధినేత కె.విజయకుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఫిక్కి నాగేంద్ర, జిల్లా ఇన్‌చార్జి భగవాన్,నాయకులు కోడూరి లక్ష్మీనారాయణ, కంటిపూడి సర్వారాయుడు,నర్సిపల్లి హారిక, వీరా వీరాంజనేయులు, క్షత్రియ బాలసుబ్రహ్మణ్యసింగ్ పాల్గొన్నారు.

# ఎర్నినానికి వారెంట్

వైసీపీ నేత పేర్ని నానిపై సోమవారం బెయిలబుల్ వారెంట్ జారీ అయింది. ఈ కేసులో కోర్టుకు హాజరుకానందున నానికి వారెంట్ జారీ చేశారు. 'సినీ నటుడు చిరంజీవే నన్నేం చేయలేకపోయారు. నాకు చిరంజీవి కులానికి చెందిన ఓట్లు అక్కర్లేదు' అని ఒక యూట్యూబ్ చానల్ ఇంటర్వ్యూలో పేర్ని నాని వ్యాఖ్యానించారు. ఈ సందరరేలోనే పవన్ ఏం చేస్తాడంటూ మాట్లాడారు. దీనిపై స్థానికులు తుమ్మ ల చందు, చిలంకుర్తి శ్రీహర్ష చిలకలపూడి పోలీసస్టేషన్‌లో 2019 మే 2న ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి కోర్టులో కేసు నడుస్తోంది.



# సజ్జల ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ రేపటికి వాయిదా

సంకరజాతి తెగ అంటూ రాజధాని ప్రాంత ప్రజల ను ఉద్దేశించి అను చిత వ్యాఖ్యలు చేసిన విషయంలో అమరావతి రాజధా ని రైతు దళిత జేఏసీ నాయకురాలు కంభంపాటి శిరీష ఇచ్చిన ఫిర్యాదు వ్యవహారంలో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ హైకోర్టులో వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామక ృషా?రెడ్డి వేసిన వ్యాజ్యంపై విచారణ బుధవారానికి వాయిదా పడింది. ఈ పిటి షన్ సోమవారం విచారణకు రాగా, సజ్జల తరపున న్యాయవాది దుష్యంత్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఇదే వ్యవహారంపై శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామక ృష?రాజు రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేశారని, దాని ఆధారంగా ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని కోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిందని గుర్తుచేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెండ లక్ష్మీనారా యణ వాదనలు వినిపిస్తూ.. ఈ ఫిర్యాదు ఆధారంగా ఇప్పటివరకు ఎలాంటి కేసూ నమోదు కాలేదని తెలిపారు. ఈ వివరాలు పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లి కార్జునరావు పూర్తి వివరాలు తమ ముందు ఉంచా లని ఆదేశించారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

## రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్, జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్



**పల్లె వెలుగు న్యూస్ (తలకొండపల్లి):** తలకొండపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మొగుళ్ల లక్ష్మమ్మ, సోమవారం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్, జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ప్రగడ సానుభూతి తెలియజేయడం జరిగింది. వెంటనే స్పందించి తమ ట్రస్టు ద్వారా తక్షణ సహాయంగా బాధిత కుటుంబానికి రూ.10,000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత, జ్యోతయ్య, గోపాల్ నాయక్, సింగల విండో డైరెక్టర్ కటికల శేఖర్, యాదవ్, రమేష్, సత్యనారాయణ, గణేషు, కుమార్, నరసింహ, శీను తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాఘవేంద్రస్వామి సంక్షిప్త జీవన మహితి.



**మంత్రాలయం జూన్16 (నందిదినపత్రిక ప్రతినిధి)** 1) శ్రీరాఘవేంద్రుల సంక్షిప్త జీవన మాహితి ఇలా......! 1)శ్రీరాఘవేంద్రుల మూలరూపం శంకుకరు?డు. 2)అవతారములు: శ్రీప్రహ్లాదరాయలు, శ్రీబాహ్లీకరాజులు, శ్రీవ్యాసరాయలు, శ్రీరాఘవేంద్రస్వాలవారు. 3)షాష్టికవంశం బీగముద్ర ఇంటితనము. 4)గోత్రము గౌతమ. 5)మత్తాత శ్రీక ృష?భట్టు. 6)తాత శ్రీకనకాచలభట్టు. 7)తండ్రి శ్రీతిమ్మనాభట్టు. 8) తల్లి గోపికాంబ. 9)అక్క వేంకటాంబ. 10) అన్న గురురాజాచార్యులు. 11) జననం క్రీ. శ. 1595, శ్రీమన్మథనామ సంవత్సరం, ఫాల్గుణ శుక్ల సప్తమి గురువారం. 12)జన్మనక్షత్రం మ ృగశిర, వ ృషభరాశి. 13) జన్మస్థలం భువనగిరి. 14)పూర్వాశ్రమపు పేరు శ్రీవేంకటనాథ. 15)అక్షర అభ్యాసం క్రీ. శ. 1597/98 శ్రీహేవలంబినామ సంవత్సరం. 16)ప్రాథమిక గురువులు బావ శ్రీలక్ష్మినరసింహాచార్యులు. 17) ఉపనయనం క్రీస్తు శకం 1602 శ్రీశుభక ృత్ నామ సంవత్సరం. 18) ఉన్నత విద్యాభ్యాసం శ్రీసుధీంద్రతీర్థుల వారి చెంత(కుంభకోణం) 19) వివాహం క్రీస్తుశకం 1614 శ్రీఆనందనామ సంవత్సరం. 20) భార్య సరస్వతీబాయి. 21)పూర్వాశ్రమపు కుమారుడు శ్రీలక్ష్మినారాయణాచార్యులు. 22)సన్యాసం స్వీకరిఃచుటకు సూచనలు-స్వప్నంలో విద్యాదేవి సరస్వతీదేవిచే. 23)సన్యాసస్వీకారం క్రీస్తు శకం శ్రీదుర్మతినామ సంవత్సరం ఫాల్గుణశుక్ల విదియ. 24)ఆశ్రమనామం శ్రీరాఘవేంద్రతీర్థులు. 25)ఆశ్రమం ఇచ్చిన గురువులు శ్రీసుధీంద్రతీర్థులు. 26)గ్రంథాలు శ్రీపరిమళ మొదలగు 48గ్రంథాలు. 27)బిరుదులు మహాభాష్య వేంకటభట్టాచార్యులు, పరిమళాచార్యులు. 28)ఆశ్రమ శిష్యులు శ్రీయోగింద్రతీర్థులు. 29)బ ృందావన ప్రవేశం క్రీ. శ. 1671 విరోధినామ సంవత్సరం శ్రావణ క ృష?పక్షం విదియ శుక్రవారం. 30)బ ృందావన స్థలం తుంగభద్ర నదీతీరం మంచాల గ్రామం(నేటి మంత్రాలయం)

# శ్రీరాఘవేంద్రస్వామి మఠం నాడు నేడు.



**మంత్రాలయం జూన్ (నందిదినపత్రిక ప్రతినిధి)** జగద్గురువులు శ్రీరాఘవేంద్ర స్వామి సజీవంగా బ ృందావనంలో ఉంటూ తనను ఆశ్రయించిన భక్తులకు అభయహస్తం, అపన్న హస్తం అందించి ఆదరిస్తున్న మహిమాన్విత మంత్రాలయ ప్రభువు శ్రీరాఘవేంద్రయ తీంద్రులు. ఆయన బ ృందావన దర్శనానికి దేశవిదేశాల నుంచి భక్తులు తండోపతండాలుగా మంత్రాలయంకు వచ్చి జగద్గురువులు శ్రీరాఘవేంద్రుల ఆశీస్సులందుకొంటున్నారు. పంచమహాపాతకాలను పోగొట్టే పారిజాతం పుష్పం మనం నిత్యం చూసే పారిజాత పూవ్వులను దేవుళ్ళకు అర్పిస్తే మానవుడు చేసుకొన్న పంపమహా పాతకాలు త ృటిలో నశించిపోతాయని పురాణేతిహాసాలు పేర్కొంటున్నాయి. పారిజాత పుష్పాలు 9 రకాలు. 1) ఎర్ర (ముద్ద)పారిజాతం. 2) రేకు పారిజాతం, 3) తెల్లగా ఎర్రకాడతో ఉండే పారిజాతం(ఇది ఎక్కువగా అందుబాటులో ఉంటుంది) 4) పసుపు పారిజాతం, 5) నీలం పారిజాతం, 6) గన్నేరు రంగు పారిజాతం, 7) గులాబీ రంగు పారిజాతం, 8) తెల్లని పాలరంగు పారిజాతం,9) ఎర్ర రంగు పారిజాతం, ఇందులోని ఎర్రరంగు పారిజాతం. ఈఎర్ర రంగు పారిజాత పువ్వులతో శ్రీమహావిషు?వును ఆరాధించరాదు. ఎరుపు తమోగుణం అయితే విషు?వు సత్వగుణం. పూజలకు పారిజాత పూవులను మొక్కనుంచి కోసి ఉపయోగించరాదు. పారిజాత మొక్క భగవంతుని తపస్సుచేత మెప్పించి తన పూలను తాను ఇస్తేనేతప్ప తన నుండి ఎవ్వరూ లాక్కోకూడదని తులసి వరం పొందిందట. పారిజాతం పూవులు వివిధ రంగుల్లో ఉంటాయి. పారిజాత మొక్క నుంచి జారిపడిన పువ్వులన్నీ పూజకు పనికిరావు. కేవలం తెల్లని రంగులో ఉంటూ ఎర్రని కాడ ఉన్న పువ్వులు మాత్రమే పూజకు వాడాలని అప్పుడే ఆపూజకు ఫలితం ఉంటుందని శాస్త్రాలు పేర్కొంటున్నాయి. ఇక రంగు, వైశాల్యం, గుణం, దేవతా స్వరూపాన్నిబట్టి దేవతలను ఆయా రంగు పారిజాత పువ్వులను పూజలకు వినియోగించినపుడే ఆ పూజలకు సార్థకత ఉంటుందని పురాణాలు చెబుతున్నాయి. భూస్పర్శ, మ ృత్తికాస్పర్శ, జలస్పర్శ, హస్తస్పర్శ, ఆతర్వాత స్వామి స్పర్శ, ఈ ఐదు స్పర్శలతో ఉన్న పూవులతో చేసే పూజలు పంచమహా పాతకాలను పోగొడతాయని వేదవేత్తలు విశదీకరిస్తున్నారు.

# పరదాలు తీయించిన మంత్రి లోకేశ

విశాఖపట్నం నోవాటెల్ హోటల్‌లో సీఎం చంద్రబాబు సోమవారం యోగాంౄర?థపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా అధికారులు బీచ్ రోడ్డులో ఉన్నవారికి హోటల్ కారిడార్‌లో ఉన్నవారు కనపడకుండా తెల్లటి పరదాలు కట్టారు. సమీక్షకు వచ్చిన మంత్రి లోకేశ్ బీచ్ వైపు చూడగా, అన్నీ పరదాలే కనిపించాయి. దాంతో ఆయన పోలీసు అధికారులను పిలిచి మాట్లాడారు. పరదాల ప్రభుత్వం పోయిందని, ఇప్పుడు పరదాలు వేయాల్సిన అవసరం లేదన్నారు. వెంటనే వాటిని తీసివేయించారు.



# పోలీస్ స్టేషన్  నాగలదిన్నె చెక్కు పోస్ట్ ను తనిఖీ







**గ్రామాల్లో ఎక్కడైనా అరాచకాలు చేస్తే శిక్షలు తప్పవు**

**గ్రామ పోలీసులపై ప్రత్యేక నిఘ**

**ఏ గ్రామంలో అయితే అరాచకాలు ఎక్కువైతావో ఆ గ్రామ పోలీస్ అధికారదే బాధ్యత**

**జిల్లా ఎస్పీ  విక్రాంత్ పటేల్ ఐపీఎస్,**

నందవరం  పల్లె వెలుగు  జూన్ 16 కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలంలో నందవరం పోలీసు స్టేషన్ ను, నాగల దిన్నె చెక్ పోస్టును తనిఖీ చేసిన కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ నందవరం పోలీసు స్టేషన్ ను, నాగల దిన్నె చెక్ పోస్టును కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. గురుజాల గ్రామంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయం ను దర్శించుకున్నారు.

**పోలీసులకు తగిన సూచనలు చేశారు.** విజిబుల్ పోలీసింగ్ చేయాలని, నేర నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. సైబర్ నేరాల బారిన పడుకండా ప్రజలకు అవగాహన చేయాలన్నారు. జిల్లా ఎస్పీ ఎమ్మిగనూరు రూరల్ సర్కిల్ సిఐ మధు సుధన్ రావు, నందవరం ఎస్సై కేశవ కానిస్టేబుల్ పాల్గొన్నారు



# విద్యుత వైర్లు ఇలా.. నాణ్యత ఎలా..?



మండల పరిధిలోని కడప-కర్నూలు జాతీయ రహదారి సమీపంలో విద్యుత స్తంభానికి 11 కేవీ వైర్లు అతుకులతో వేలాడుతున్నాయి. దీంతో గాలీవాన వచ్చినప్పుడు విద్యుత వైర్లు ఒక దానికొకటి తగులుకుని సరఫరా బ్రేక్డౌనతో నిలిచి తద్వారా గ్రామా లు అంధకారంలో ఉండిపోవాల్సి వస్తోందని గ్రామస్థులు వాపోతున్నారు. నియోజకవర్గంలో ఎక్కడైనా విద్యుత్తు లైన్లు కిందకు వేలాడుతున్నా రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని మైదుకూరు శాసనసభ్యుడు పుట్టా సుధాకర్యాదవవ్ విద్యుత అధికారులకు సూచిస్తున్నా వారు పట్టించు కోవడంలేదేని ప్రజలు పేర్కొంటున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన గ్రామాల్లో ఇలాంటి సమస్యలు మరెన్నో ఉన్నాయి. ఇదిలా ఉండగా ప్రతి నెల రెండవ శనివారం విద్యుత తీగెల మరమ్మతులు చేస్తున్నామంటూ ఆ శాఖ అధికారులు కొన్ని గంటలపాటు విద్యుత సరఫరా నిలిపివేసి మరమ్మతు పనులు చేస్తున్నా ఇలాంటి 11 కేవీ వైర్లను ఎందుకు సరి చేయడంలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. విద్యుత అధికారుల నిర్లక్ష్యం వల్ల గాలీవానకు విద్యుత వైర్లుగాని, స్తంభాలు గాని కిందపడితే ప్రమాదాలు చోటు చేసుకోవడంతోపాటు గ్రామాల్లో అంధకారం ఏర్పడు తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్తు ఇవ్వకపోగా అతుకుల వైర్లతో ఉన్న కరెంటే సక్రమంగా ఇవ్వాలేని పరిస్థితులు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇలా వేలాడుతున్న వైర్లను మరమ్మతులు చేసి రైతులకు నాణ్యమైన విద్యుత ఇవ్వాలని కోరుతున్నారు. విద్యుత ఏఈ ఏమన్నారంటే: ఇలాంటి సమస్యలు తమ దృష్టికి రాలేదని విద్యుత శాఖ ఇనచార్జి ఏఈ నాగరాజు పేర్కొన్నారు. 11 కేవీ విద్యుత వైర్ల అతుకుల విషయమై 'ఆంధజ్యోతి' వివరణ కోరగా ఎక్కడైనా ఇలాంటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుతను అందించడమే విద్యుత శాఖ లక్ష్యమని ఈ సందరరేగా ఆయన వెల్లడించారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి.





## ప్రజావాణి ఫిర్యాదులు- 63. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో(  పల్లె వెలుగు  ) జూన్ 16: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. స్వీకరించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 63 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 30, భూ సమస్యలు 17, ఉపాధి కల్పనకు 06, పెన్షన్ 01, ఇతర శాఖలకు సంబంధించినవి 09 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, ఎంపిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# స్టాప్ డయేరియా క్యాంపియన్‌బి2025  డిస్టిక్ టాస్క్ ఫోర్స్ సమావేశం



## జిల్లా అడిషనల్ కలెక్టర్( రెవెన్యూ) మహేందర్

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూన్ 16: తెలంగాణ రాష్ట్రం కుటుంబ సంక్షేమ మరియు ఎన్హెచ్ఎం డైరెక్టర్ కమిషనర్ హైదరాబాద్ ఆదేశాల మేరకు ,ఈరోజు జిల్లా కలెక్టర్ కానారేన్స్ హాల్లో" స్టాప్ డయేరియా క్యాంపియన్‌బి2025"మీద డిస్టిక్ టాస్క్ ఫోర్స్ మీటింగ్ జరిగింది. ఈ డిస్టిక్ టాస్క్ ఫోర్స్ మీటింగ్ ఉద్దేశించి జిల్లా అడిషనల్ కలెక్టర్( రెవెన్యూ) మహేందర్ జి మాట్లాడుతూ, డయేరియాతో ఏ ఒక్క పిల్లవాడు మరణించకూడదని, వర్షాకాలంలో త్రాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున క్లోరినేషన్ చేసిన నీటిని గ్రామాలలో సరఫరా చేస్తే డయేరియా నివారించవచ్చని, డయేరియా కంట్రోల్ ముందస్తు చర్యలపై, గ్రామాలలో అవగాహన కల్పించాలని వైద్య శాఖను కోరుతూ, వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ , పంచాయతీరాజ్ శాఖ విద్యాశాఖ, రూరల్ డెవలప్మెంట్, మిషన్ భగీరథ శాఖలు సమన్వయంతో పనిచేసే ములుగు జిల్లాలో డయేరియాతో మరణాలు సంభవించకుండా అరికట్టాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ 0-5 సంవత్సరాలున్న ప్రతి ఇంటిలో ఓ ఆర్ ఎస్ మరియు జింక్ టాబ్లెట్ లను అందుబాటులో ఉంచాలని, పాఠశాలల విద్యార్థులకు హ్యాండ్ వాషి పై డీమాన్స్ట్రేషన్ చేసి విద్యార్థులకు అవగాహన కల్పించాలని, వ్యక్తిగత పరిశుభ్రతకూ అలవాటు పడే విధంగా విద్యార్థులను తయారు చేయాలని విద్యాశాఖకు సూచించారు. అంగన్వాడి సెంటర్లలో వి హెచ్ యన్ డి కి, వచ్చే గర్బిణీ స్త్రీలకు పాలిచ్చు తల్లులకు డయేరియా నియంత్రణకు ముందస్తు తీసుకోవలసిన చర్యలు, వేడి చల్లార్చిన నీటిని పిల్లలకు తాగించాలని ,వేడివేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని, ఆహార పదార్థాలపై మూతలు పెట్టుకోవాలని, మరుగుదొడ్లనే ఉపయోగించుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత కలిగి ఉండాలని మొదలగు విషయాలపై అవగాహనను పెంపొందిస్తే, స్టాప్ డయేరియా క్యాంపెయిన్‌బి 2025 ను విజయవంతము చేయవచ్చునని జిల్లా శిశు ఆరోగ్యము మరియు వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ .రణధీర్ వివరించారు. వైద్య ఆరోగ్య శాఖలోని ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు ఇంటింటి సందర్శన కావించి వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. పాఠశాలల్లో మరియు అంగన్వాడి సెంటర్లలో ఆశ్రమ స్కూళ్లలో, ట్రైబల్ వెలేరే పాఠశాలలలో, ఉచిత వైద్య క్యాంపులను నిర్వహిస్తూ, ఆరోగ్య సూత్రాలపై అవగాహనను పెంపొందిస్తున్నామని, అలాగే ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లలో ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మరియు పాఠశాలల్లో ఓ ఆర్ ఎస్ జింక్ కార్నర్లను ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెమో సంపత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర? సంపత్ రావు జిల్లా లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.



# రైతు నేస్తం సీఎం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్



ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు  ) జూన్ 16: రైతు నేస్తం కార్యక్రమం లో భాగంగా 1031 రైతు వేదికలకు వీడియో కానారేన్స్ అనుసంధానం కార్యక్రమాన్ని సోమవారం హైదరాబాద్ లో లాంఛనంగా ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి. ఈ వీడియో కానారేన్స్ కు జిల్లాలోని మల్లంపల్లి మండలం కేంద్రంలోని రైతు వేధిక నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, మండల వ్యవసాయ శాఖ అధికారి, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



# వ్యాయామం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం .

**వ్యాయామం శక్తిని పెంచుతుంది. దశల వారిగా ప్రతి పేదవాడికి ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత మాది . రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**



ములుగు జిల్లా బ్యూరో (  పల్లె వెలుగు  ) జూన్ 16: క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు, ఆందోళనలను నివారించవచ్చనీ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని తోపు కుంట లో తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ సెంటర్ ను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు. ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లా కేంద్రం లో రెండు ఓపెన్ జిమ్ సెంటర్లు లు ఉన్నాయని జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని,ఆత్మగౌరవాన్ని మెరుగుపరుస్తుందని, వ్యాయామం అధిక బరువు పెరగకుండా నిరోధించడంలో, బరువు తగ్గకుండా ఉండటానికి సహాయపడుతుందని అన్నారు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు పొంది డబ్బు సంపాదించడమే ముఖ్యం కాదని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ప్రతి మండలంలో ఒక జిమ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా లో ఇళ్లు లేని నిరుపేదలకు మొదటి విడత గా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందచేయడం జరిగినదని అన్నారు. ఇళ్ళు లేని నిరుపేదలు ఆందోళన చెందవద్దనీ స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవారికి సొంత ఇంటి నిర్మాణం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందని, రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల మంజూరు నిర్మాణాలు కొనసాగుతున్నాయని, దశలవారీగా ప్రతి ఒక్కరికి సొంత ఇంటిని నిర్మించి ఇవ్వడం కోసం ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి సీతక్క తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంక్షేమ పథకాలు సన్న బియ్యం, రైతు బంధు, రైతు భరోసా, బోనస్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, తదితర పేదల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# వరల్డ్ రికార్డుకు రెడీ విశాఖలో సీఎం చంద్రబాబు

యోగాను ప్రతి ఒక్కరి జీవితంలో అంతరాగేం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందుకోసం ఆఫ్లైన్, ఆన్లైన్ విధానాల్లో నిరంతర యోగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విశాఖపట్నంలో ఈ నెల 21న నిర్వహించనున్న 'యోగాంధ్ర' అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి సోమవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సమీక్షకు ముందు, ముఖ్యమంత్రి చంద్రబాబు యోగా కార్యక్రమ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఆర్కే బీచ్ను సందర్శించి, జిల్లా అధికారులతో మాట్లాడి పలు కీలక సూచనలు చేశారు. వీఐపీల భద్రత, ఇతర ముఖ్యమైన అంశాలపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇక సమీక్ష సమావేశంలో, యోగా దినోత్సవ ఏర్పాట్లకు సంబంధించి స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష? బాబు ముఖ్యమంత్రికి వివరాలు అందించారు. భద్రతాపరమైన అంశాలపై డీజీపీ హరీశ్‌గుప్తా వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ, "పదేళ్ల తర్వాత అతిపెద్ద యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమం వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించేలా ఏర్పాట్లు పర్యవేక్షించాలి" అని తెలిపారు.

# అంతర్జాతీయ యోగా డే నిర్వహణకు సర్వం సిద్ధం







**5 లక్షల మంది ఒకేచోట యోగా చేసేందుకు వేదికైన విశాఖ**

**నాకు నచ్చిన నగరం విశాఖ...**

**ప్రజలు చాలా క్రమశిక్షణతో ఉంటారు**

**యోగా అందరి జీవితాల్లో భాగం కావాలి**

**విశాఖ యోగా డే డిక్లరేషన్ ప్రకటిస్తాం**

**విద్యార్థి దశ నుంచే యోగా అలవాటు కావాలి**

**-మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**ఆర్కే బీచ్‌లో ఈ నెల 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన ముఖ్యమంత్రి**

**అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష**

**విశాఖటప్నం,చీఫ్ బ్యూరో జూన్ 16 పల్లె వెలుగు** ఈ నెల 21న విశాఖపట్నం ఆర్కే బీచ్‌లో నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సర్వం సిద్ధం చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఒకేచోట 5 లక్షల మందితో నిర్వహించే ఈ కార్యక్రమానికి విశాఖపట్నం వేదికైందని అన్నారు. ఆర్కే బీచ్ రోడ్డులో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ వేదికకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించిన సీఎం అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆంధ్రా యూనివర్సిటీ కాలేజీ గ్రౌండ్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులు, కూటమి ప్రజాప్రతినిధులు, నేతలతో నోవాటెల్ లో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

**నాకు నచ్చిన నగరం విశాఖ** 'నేను ఎప్పుడూ ఇష్టపడే నగరం విశాఖపట్నం. ఇక్కడ ప్రశాంతత, సానుకూల వైఖరి, మంచికి సహకరించే మనస్తత్వం కలిగిన ప్రజలు ఉంటారు. హుద్‌హుద్ తుఫాన్ వచ్చిన సమయంలో వారం రోజుల పాటు విశాఖపట్నంలోనే ఉన్నాను. సంయమనంతో సమిష్టిగా ఉండి విపత్తును ఎదుర్కొందామని ప్రజలకు పిలుపునిచ్చా. ప్రజలందరినీ సాధారణ స్థితికి తీసుకొచ్చేవరకు కొన్ని నియమాలు పాటించాలని కోరితే అంతా పాటించారు. ఆ సమయంలో దీపావళి పండుగ కూడా వచ్చింది. ఈదురుగాలులకు నేలకొరిగిన చెట్లన్నీ ఎండిపోయాయి. అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయి, పండుగ జరుపుకోండి కానీ క్రాకర్స్ కాల్చవద్దని ప్రజల్ని కోరాను. క్రాకర్స్ కాల్చకుండా క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతో మెలిగారు.

**డిక్లరేషన్ ప్రకటిస్తాం** 'నేను ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాల్లో యోగా డేనే అత్యంత పెద్దది, గొప్పది. ఆరోగ్య రంగంలో పెద్ద గేమ్ ఛేంజర్ అవుతుంది. ఈ నెల 20న మాక్ ఈవెంట్ నిర్వహించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నాం. విశాఖపట్నం యోగా డే డిక్లరేషన్ ప్రకటిస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏం చేయగలుగుతాయో డిక్లరేషన్ ద్వారా ప్రకటిస్తాం.

**గిన్నిస్ రికార్డు సాధిస్తాం** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణకు విశాఖ అనువైన ప్రదేశం, మీరు చేయగలుగుతారని ప్రధాని మోదీ చెప్పగానే విజయవంతంగా చేస్తామని చెప్పా. యోగాను ప్రపంచమంతా జరుపుకునేలా ప్రధాని మోదీ కృషి చేశారు. 21వ తేదీన పౌరులు పాల్గొనేందుకు ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. సుందర నగరంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం చేయడం మన అదృష్టం. యోగా భవిష్యత్తులో అందరి జీవితంలో భాగం కావాలి. టెక్నాలజీ యుగంలో తీరికలేకుండా గడుపుతున్నాం. అందరిలో ఉండే ఆందోళన, ఒత్తిడి, ఆరోగ్య సమస్యలకు యోగా పరిష్కారం. రాష్ట్రంలో యోగాంధ్ర థీమ్‌తో నెలరోజులపాటు కార్యక్రమం చేపట్టాం. చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా నెల రోజులుగా యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 1 లక్ష ప్రదేశాల్లో నిర్వహిస్తాం. 2 కోట్లమంది యోగా డేలో పాల్గొంటారు. ఇప్పటికే 2.17 కోట్లమంది పాల్గొంటామని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 25 లక్షల మందికి సర్టిఫికెట్లు ఇస్తాం. గిన్నిస్ రికార్డుకు ప్రయత్నిస్తున్నాం..తప్పకుండా సాధిస్తాం.

**విద్యార్థి దశనుంచే యోగా అలవాటు చేసుకోవాలి** '9వ తరగతి పైన చదివే ప్రతి విద్యార్థి యోగా అలవాటు చేసుకోవాలి. మహిళలు, పురుషులు అనే వ్యత్యాసం లేకుండా అందరూ భాగస్వాములు కావాలి. శిక్షకులు, డాక్టర్లను అందుబాటులో ఉంచుతాం. ప్రతి 100 మందికి ఒక మరుగుదొడ్డి ఏర్పాటు చేశాం. యోగా కార్యక్రమానికి వచ్చే వారికి వాహన సదుపాయం కల్పించాం. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వచ్చే అవకాశం ఉంది. 11 నేవీ షిప్పుల్లో యోగాసనాలు ఉంటాయి. ఏదైనా అనివార్య పరిస్థితులు ఏర్పడి ఆర్కే బీచ్‌లో ఆంటంకం కలిగితే ప్రత్యామ్నాయంగా ఆంధ్రా యూనివర్సిటీలో కూడా నిర్వహించేలా ఏర్పాట్లు చేశాం. ఇప్పటికే 3.5 లక్షల మందికి యోగా మ్యాట్స్ సిద్ధం చేశాం. 5 లక్షల మందికి టీ షర్ట్స్ అందిస్తాం.

**వారసత్వ సంపద యోగా** ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం భాగస్వామ్యమై ప్రజా ఉద్యమంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలి. ఇది ప్రజల కోసం చేసే కార్యక్రమం. యోగా వారసత్వ సంపద. భావితరాలకు అప్పగించే బాధ్యత మనమంతా తీసుకోవాలి. ప్రస్తుతం ఏదైనా ఆరోగ్య సమస్యకు మెడిసిన్ వేసుకుంటున్నాం. తర్వాత దాని ప్రభావం శరీరంలో తప్పకుండా చూపిస్తుంది. యోగాకు కొంత సమయం కేటాయించి చేస్తే ఇంట్లో వారికి, సమాజానికి భారం కాకుండా ఆరోగ్యంగా ఉంటాం. అన్ని వర్గాలు, మతాలు, కులాలు, ప్రాంతాలు కలసి చేయాల్సిన కార్యక్రమం ఇది. దీనిద్వారా మెరుగైన జీవన ప్రమాణం లభిస్తుంది. మా ప్రభుత్వం ఆరోగ్యానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తోంది. 30 రోజుల కార్యక్రమం తర్వాత కూడా యోగా కార్యక్రమాలు కొనసాగించేలా ప్రయత్నిస్తాం.

**కలుషిత ఆలోచనలతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు** 'బిల్ గేట్స్ ఫౌండేషన్ ఏపీ వైద్య రంగంలో సేవలందించేందుకు ముందుకొచ్చింది. ప్రస్తుతం కుప్పంలో పైలట్ ప్రాజెక్టు చేపట్టాం. 6 నెలల్లో చిత్తూరు, రెండేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా సేవలు నిర్వహిస్తాం. ఏపీని ఆరోగ్యాంధ్రగా మార్చుతా. హెల్తీ, వెల్తీ హ్యాపీ రాష్ట్రంగా మార్చుతాం. కలుషిత ఆలోచన చేస్తే కలుషిత ఫలితాలే వస్తాయి...స్వచ్ఛమైన ఆలోచనలు చేస్తే స్వచ్ఛమైన పలితాలు వస్తాయి. ఇది మీడియా, సోషల్ మీడియా, రాజకీయ నాయకులు, సమాజంలో అన్ని వర్గాలకు వర్తిస్తుంది. కొందరు కలుషిత ఆలోచన చేసి సమాజాన్ని కలుషితం చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు. అలాంటి వారిని సమాజానికి దూరం పెడితేనే బాగుంటాం. లేదంటే సమస్యల సుడిగుండంలో ఇరుక్కుపోతాం.' అని సీఎం చంద్రబాబు అన్నారు.





## ఆరేళ్ళ క్రితం వాడు నలుగురిని చంపేశాడు.



**మంత్రాలయం జూన్16 పల్లె వెలుగు** ఇప్పుడు కొత్త జైలర్ వచ్చినా కూడా వాడిని మాత్రం బయటకు తీసుకురారు. అని భయపడుతూ రూమ్ నెంబర్ 13 లో ఉన్న ఖైదీని చూస్తూ చెప్పాడు ఓ ఖైదీ . అవునా వాడి పేరేంటి? అని అడిగాడు మరొక ఖైదీ నేనిక్కడ 10 సంవత్సరాలుగా ఉంటున్నాను . వాడి పేరు కాదు కదా మొఖం కూడా నేను చూడలేదు. అందరూ వాడిని 402 అంటారు. అప్పుడెప్పుడో వాడిని సెల్లులో నుండి బయటకు తీసుకువస్తే ఇక్కడే ఉన్న నలుగురు ఖైదీలను వాడు చంపేశాడు . అప్పటినుండి వాడిని ఆసెల్ లోపల ఉంచారు కానీ బయటకు మాత్రం తీసుకు రావట్లేదు.అని చెప్పాడు మొదటి ఖైదీ. ఏయ్ అందరూ లైన్లో నిలబడండి. కొత్త జైలర్ గారు వస్తున్నారు. బుద్ధిగా నడుచుకున్నారంటే మిమ్మల్ని తొందరగా బయటకు పంపిస్తారు . పిచ్చి వేషాలు వేశారంటే పది రోజులు చీకటి గదిలోనే ఉంటారు. అని ఖైదీలను అందరిని బెదిరించాడు ఓ సెంట్రీ . ఖైదీల అందరూ గ్రౌండ్ లోకి వచ్చి వరుసగా నిలబడుతూ ఉన్నారు.అంతలో కొంతమంది దృష్టి అక్కడ ఉన్న టెర్రరిస్టుల మీద పడింది .ఓరి నాయన ఈటెర్రరిస్టులను కూడా గ్రౌండ్ లోకి ఎందుకు తీసుకు వస్తున్నారు ? వీళ్ళ వల్ల ఏదైనా గొడవ జరుగుతుందేమో అని భయపడ్డారు కొంతమంది ఖైదీలు. మరోవైపు రూమ్ నెంబర్ 13 లో ఉన్న ఖైదీ దగ్గరకు వెళ్లి , కొత్త జైలర్ వస్తున్నాడు . నువ్వు కూడా బయటకు వస్తావా 402 ? అని అడిగాడు సెంట్రీ శంకర్ పటేల్. వాడు నాకోసం వస్తున్నాడా? అని నిర్లక్ష్యంగా అడిగాడు ఆ ఖైదీ నెంబర్ 402. జైలర్ గారికి గౌరవం ఇచ్చి మాట్లాడు అని సీరియస్ గా చెప్పాడు శంకర్ పటేల్. ఎవరికి గౌరవం ఇవ్వాలో నాకు బాగా తెలుసు . అది సరే కానీ నీ దగ్గర పంచదార ఉంటే పంపించు . నా గదిలో చీమలు ఉన్నాయి . వాటికి మేత వెయ్యాలని గదిలో నేల మీద ఉన్న చీమలను చూస్తూ శంకర్ తో చెప్పాడు. ఆఖైదీ చీమకి కూడా హాని చెయ్యని వాడివి జైలుకు ఎందుకు వచ్చావు ? నీ వాళ్లంటూ ఎవరూ లేరా ? ఇన్ని సంవత్సరాలలో నిన్ను చూడడానికి ఒక్కరు కూడా ఎందుకు రాలేదు ? అని అనుమానంగా అడిగాడు శంకర్. అతనికి సమాధానం చెప్పకుండా ఎటో చూస్తూ ఉండిపోయాడు ఆ ఖైదీ నెంబర్ 402.అంతలో కొత్త జైలర్ వచ్చాడు అని ఎవరో గట్టిగా అరవడంతో శంకర్ జైలర్ దగ్గరకు వెళ్ళాడు.సర్ ఖైదీల అందరూ మిమ్మల్ని పలకరించ డానికి బయటే ఉన్నారు. మీరు ఒకసారి వాళ్లను చూస్తే లోపలికి పంపిస్తాము . పాలలో కొంతమంది టెర్రరిస్టులు కూడా ఉన్నారు . ఎక్కువసేపు టెర్రరిస్టులు గ్రౌండ్లో ఉండడం మంచిది కాదని జైలర్ సందీప్ శర్మతో చెప్పాడు శంకర్.సరేనని అందరిని పలకరించడానికి గ్రౌండ్ లోకి వెళ్లి ఒక్కొక్కరిని చూస్తూ ముందుకు కదులుతూ ఉన్నాడు సందీప్ శర్మ . అంతలో చివరి లైన్ లో ఉన్న టెర్రరిస్టులు ఒకరికొకరు సైగ చేసుకున్నారు . గ్రౌండ్లో పాతిపెట్టిన గాజు ముక్కలు బయటకు తీసి ముందుకు దూకి సందీప్ శర్మ మెడకు గురి పెట్టారు.మర్యాదగా తలుపులు తెరవండి . లేదా మొదటి రోజే మీ కొత్త జైలర్ చచ్చిపోతాడు అని వార్నింగ్ ఇచ్చాడు ఒక టెర్రరిస్ట్ . మర్యాదగా సార్ ని వదిలిపెట్టు షకీర్ . తలుపులు తెరిచినా మీరు పారిపోలేరు . మా వాళ్లు కాల్చి చంపేస్తారు. అని బెదిరించాడు శంకర్ ఎలా తప్పించుకోవాలో మాకు తెలుసు కానీ ముందు తలుపులు ఓపెన్ చెయ్ . లేదంటే వీడు చస్తాడు అని సందీప్ శర్మ గొంతును బలంగా పట్టుకుంటూ చెప్పాడు షకీర్, టెర్రరిస్టులు అందరూ కలిసి అక్కడ ఉన్న వారిని బెదిరిస్తూ సందీప్ శర్మను డోర్ దగ్గరకు తీసుకు వెలుతూ ఉన్నారు . వెంటనే శంకర్ రూమ్ నెంబర్ 13 దగ్గరకు చేరుకున్నాడు. మా సార్ ని కాపాడు. ఆ టెర్రరిస్టుల నుండి నువ్వే ఆయనను కాపాడగలవు. అని ఖైదీ నెంబర్ 402తో కంగారుగా చెప్పాడు శంకర్ . ఖైదీ నెంబర్ 402 కొత్త జైలర్ సందీప్ శర్మను కాపాడగలడా? చీమకు కూడా అపకారం చేయని అతను నలుగురిని ఎందుకు చంపాడు? అతను బ్యాగ్రౌండ్ ఏంటో తెలుసుకోవాలి అంటే క్లిక్ చేయండి.

## నేను ప్రస్తుతం నా అత్త మామలతో కలిసి ఉన్నాను.

**మంత్రాలయం జూన్ 16 ( పల్లె వెలుగు ప్రతినిధి)** నేను కొంతవరకు గ్రామంలాంటి ప్రాంతంలో నివసిస్తున్నాను. నాకు 10 నెలల వయస్సు గల ఆడపిల్ల ఉంది, మరియు నేను ఇంటి బాధ్యతలను నిర్వహిస్తూనే, నాబిడ్డను జాగ్రత్తగా చూసుకోవడం మరియు కార్యాలయ పనిని నిర్వహించడం. నేటితరంలో చాలా మంది భర్తలు తమ భార్యలను ఇంటి పనులు మరియు పిల్లల సంరక్షణతో మద్దతు ఇస్తారు. కానీ నా విషయంలో ఇది భిన్నంగా ఉంటుంది. నాభర్త చాలా ప్రేమగలవాడు, అయినప్పటికీ అతను దానిని బహిరంగంగా వ్యక్తపరచలేదు నేను ఇప్పటికీ అతని ప్రేమనుఅనుభవిస్తాను. అయితే, కొన్నిసార్లు నేను నాజీవితాన్ని ఇష్టపడను. నేను ఒక రకమైన జైలులో నివసిస్తున్నట్లు అనిపిస్తుంది. నన్ను అర్థం చేసుకున్న వారు ఎవ్వరూ ఇక్కడ లేరు. నాభర్తకు కోపం వచ్చినప్పుడు, అతను కొన్నిసార్లు నన్ను అరుస్తూ విషయాలు విసిరివేస్తాడు. నేను తిరిగి అరవలేను ఎందుకంటే ఇది అతని ఇల్లు మరియు వారు నిరంతరం నాకు గుర్తు చేస్తారు. నాతల్లిదండ్రులతో ఇవన్నీ పంచుకోవాలని అనుకోవడం లేదు ఎందుకంటే నాకు వారిని బాధపెట్టడం ఇష్టం లేదు.నాకు ఏదో సలహా అవసరం. నేను కుటుంబ సభ్యునిగా జీవించాలని కుంటున్నాను. నాకారణాలు నాకు ఉన్నాయి. మాది ప్రేమ వివాహం. నాఅత్తకు చాలా అత్యాశ మరియు ఎల్లప్పుడూ పొరుగు వారి ముందు చూపించాలని అనుకుంటూ ఉంటారు. ఆమె తరచూ నాకుటుంబం నుండి ఎక్కువ డిమాండ్ చేస్తుంది. నేను తగినంత కట్నం తీసుకు రాలేదని లేదా నేను సరసమైన చర్మం గలవాడిని కాదని నాఅత్తగారు నిరంతరం ఫిర్యాదు చేస్తుంది. అయినప్పటికీ, ఆమె ఆకాంక్ష పూర్తి కాదు.

# అసలైన ఆనందం యొక్క రహస్యం

ఒకానొకప్పుడు ఒక యువకుడు ఉండేవాడు, అతను అసాధారణంగా చురుకైన మనస్సు కలిగినవాడు. ఏదైనా చాలా త్వరగా, సులభంగా నేర్చుకునే ప్రత్యేకమైన ప్రతిభను కలిగినవాడు. చాలామందికి ఏదైనా నేర్చుకోవడానికి కొన్ని నెలలు లేదా సంవత్సరాలు పడుతుంది, అయితే అదే విషయాన్ని అతను కొద్ది రోజుల్లోనే నేర్చుకోగలడు. అతని కీర్తి చాలా దూరం వ్యాపించి, అంతటి తెలివితేటలు కలిగినవారు ఎవరూ లేరని అందరూ చెప్పుకోవడం మొదలుపెట్టారు. కానీ లోలోపల అసంతృప్తిగా, కొంత కలవరానికి గురవుతున్నాడని అతనికిమటుకే తెలుసు. ప్రతి వ్యక్తికీ, బయటవారికి ఎలా కనిపించినా, తన అంతర్గత స్థితి గురించి, లోపల నుండి తాను ఎలా ఉన్నాడో తెలుస్తుంది. అలాగే ఇతను కూడా అంతర్గతంగా చాలా ఇబ్బందిపడుతున్నాడు, కానీ తన అహంకారంతో, గర్వంతో తన ఇబ్బందులను కప్పిపుచ్చాలనుకున్నాడు. చాలా మంది చేసేది ఇదే. తన కీర్తిని మరింతగా పెంచుకోవడానికి రకరకాల కొత్త విషయాలను ఎప్పటికప్పుడు నేర్చుకుంటూనే ఉన్నాడు. చిత్రలేఖనం, శిల్పాలు చేయడం, పాటలు పాడడం, చక్రాలు చేయడం కూడా అతను నేర్చుకున్నాడు. ఇప్పటి వరకు జీవితంలో తాను చూసిన పనులన్నీ, చేయడం నేర్చుకున్నాడు. అతను తన తెలివితేటలు చూసుకుని చాలా గర్వపడుతూఉంటాడుబీ ఎందుకంటే ఒక సాధారణ వ్యక్తి ఒకటి, రెండు లేదా మహాఅయితే మూడు పనులు చేయగలుగుతాడు. కానీ ఇక్కడ ఉన్న ఈ ప్రత్యేకమైన వ్యక్తి ప్రతిదీ చేయగలగడమే కాకుండా అన్నీ చాలా బాగా చేయగలడు కూడా. ఒక రోజు అతను, గౌతమ బుద్ధుడిని చూడడం తటస్థించింది. ఒక వ్యక్తిని చూసి అసూయపడడం అతనికి ఇదే మొదటిసారి. అప్పటిదాకా తనని చూసి అసూయపడే వాళ్లను మాత్రమే చూసాడు. ఎక్కడ అసూయ ఉంటుందో, అక్కడ పోలిక ఖచ్చితంగా ఉంటుంది. కాబట్టి ఈ వ్యక్తి తనను తాను బుద్ధుడితో పోల్చుకోవడం మొదలుపెట్టాడు. బుద్ధుడి వద్ద ఒక భిక్ష పాత్ర మాత్రమే ఉందని గమనించాడు, కానీ అతని వద్ద చాలా డబ్బు ఉంది. బుద్ధుని బట్టలు చాలా మామూలుగా ఉన్నాయి, కానీ తాను మాత్రం అత్యుత్తమమైనవి, విలువైన దుస్తులతో ఆకర్షణీయంగా ఉన్నాడు. బుద్ధుడు నేలపై చెప్పులు లేకుండా నడుస్తాడు, చెప్పులు లేకుండా నడిచే అవసరం తనకు ఎప్పుడూ రాదు. ఈ విధంగా, ఆ వ్యక్తి బుద్ధుడిని వందల విషయాలలో పోల్చడం కొనసాగించాడు, కానీ ఎన్నిరకాలుగా పోల్చిచూసినా కూడా, బుద్ధుడి పట్ల అతనికున్న అసూయ ఒక్క శాతం కూడా తగ్గలేదు. తనలో తాను ఇలా ఆశ్చర్యపోయాడు: "అతని కంటే 100 రెట్లు మెరుగైన జీవితం నాకు ఉన్నప్పుడు, ఈ పేద సన్యాసిని చూసి నేను ఎందుకు అసూయపడుతున్నాను? ! ప్రజలందరూ కూడా అతనికి చాలా గౌరవం ఇస్తున్నారు. అతనిని చూసి నేను అసూయపడే విషయం – అతని వద్ద ఉన్నది, నావద్ద లేనిది, ఏమిటి?" చాలా సమయం తన స్వంత ఆలోచనలలో, ప్రశ్నలలో మునిగిపోయిన తర్వాత, ఆ వ్యక్తి స్వయంగా బుద్ధుని వద్దకు వెళ్లి అతని విజయరహస్యమేమిటని అడగాలని నిర?యించుకున్నాడు. ఆ వ్యక్తి తన సేవకులతో కలిసి బుద్ధుని వద్దకు వెళ్లి, "నేను ఈ పట్టణంలోకెల్లా అత్యంత తెలివైనవాడిని, చాలా సంతోషకరమైన వ్యక్తిని. మీ చుట్టూ ఏ పని జరుగుతున్నా, ఆ పనులన్నీ ఎలా చేయాలో నాకు తెలుసు. నేను ఏ పనినైనా అతి తక్కువ సమయంలో నేర్చుకోగలను. నా చుట్టూ ఉన్న ప్రతి ఒక్కరూ నన్ను గౌరవిస్తారు. అయినా కూడా నాకు మీ మీద అసూయగా ఉంది. మీరు ఏమి సాధించారో తెలుసుకోవాలన్న ఆత్రుతతో ఉన్నాను. ఇంతమంది మిమ్మల్ని ఎందుకు గౌరవిస్తున్నారు?" బుద్ధుడు ప్రశాంతంగా ఇలా సమాధానమిచ్చాడు, "అలాంటి విజయాలేమీ నేను సాధించనప్పటికీ, ఒక విజయం సాధించానని మాత్రం చెప్పగలను." ఆ వ్యక్తి "అదేమిటో నేను తెలుసుకోవచ్చా?", అని అడిగాడు.

దానికి బుద్ధుడు, "నేను సాధించిన విజయాలన్నింటినీ వదిలేసుకోవడమే నేను సాధించిన విజయం", అని అన్నాడు ఆ వ్యక్తి ఆశ్చర్యానికి లోనయ్యి, బుద్ధుడితో ఇలా అన్నాడు, " మీరన్నది నాకు అర్థం కాలేదు." బుద్ధుడు ఇలా అడిగాడు, "నిన్ను ఎవరైనా మెచ్చుకుంటే నీకు ఇష్టమా?" దానికి ప్రతిస్పందిస్తూ, "అవును, అందరూ అది ఇష్టపడతారు కదా."

**బుద్ధుడు, "మరి దూషిస్తే?"** ఆ వ్యక్తి, "ఈ ప్రపంచంలో ఎవరికీ దూషింపబడటం ఇష్టముండదు కదా?" బుద్ధుడు ఇలా అన్నాడు, "సంతోషాన్ని కలిగించేదాన్ని, బాధ కలిగించేదాన్ని – నేను రెండింటిని అధిగమించాను. నేను దూషించటం వల్ల బాధపడను, లేదా ఏ ప్రశంసల వల్లా సంతోషించను. అదే నీకు, నాకు మధ్య ఉన్న తేడా."

**దానికి అతను, "అది ఎలా సాధ్యమవుతుంది?"** బుద్ధుడు నవ్వి, "మీరు వందలాది విషయాలు నేర్చుకున్నారు, కానీ ఒక ముఖ్యమైన విషయం నేర్చుకోవడం మర్చిపోయారు" అని అన్నాడు.

**ఆ వ్యక్తి ఆశ్చర్యంతో, "ఏమిటది?"** "మీ మనస్సును ఎలా నియంత్రించాలో మీకు తెలుసా?", బుద్ధుడు అడిగాడు. ఇది విన్న వ్యక్తి తన అసూయకు కారణం ఏమిటో తక్షణమే గ్రహించాడు. బుద్ధుడు ఇలా కొనసాగించాడు, "తన మనస్సును గెలవని వ్యక్తి, ప్రపంచాన్ని జయించినా ఏమీ గెలవనట్టేబీ తన మనస్సును జయించి, ప్రతిదీ కోల్పోయిన వ్యక్తి వాస్తవానికి ప్రతిదీ గెలిచినట్లే, ఎందుకంటే తన మనస్సును నియంత్రించేవాడు మాత్రమే నిజంగా సంతోషంగా ఉంటాడు." బుద్ధుని మాటలు వినగానే, ఆ వ్యక్తి యొక్క అహం కరిగిపోయి, బుద్ధుడిని ఇలా అడిగాడు, "నా మనస్సును ఎలా జయించాలో నాకు నేర్పించగలరా?" బుద్ధుడు, "తప్పకుండా, కానీ మీ విజయాలను మీ నుండి తీసివేయాల్సివస్తుంది", అని సమాధానమిచ్చాడు. ఆ వ్యక్తి, "నేను సిద్ధంగా ఉన్నాను", అని ఆ రోజు నుండి ధ్యానం చేయడం ప్రారంభించాడు. ఎందుకంటే మనస్సును అదుపులో ఉంచుకోవడానికి ధ్యానం ఒక్కటే మార్గం అని తెలుసుకున్నాడు కాబట్టి. మనస్సు ఒక సామరస్య స్థితిలో ఉన్నట్లయితే, బాహ్య పరిస్థితుల, బాహ్య వాతావరణ ప్రభావం దానిపై ఉండదు, అంతరంగంలోని అలజడి కూడా ఉండదు. ధ్యానం యొక్క నిరంతర సాధనతో, మనస్సు ప్రశాంతంగా, స్థిరంగా ఉంటుంది. మనస్సు యొక్క కార్యకలాపాలను నిశ్చలపరచడంలో, స్థిరపరచడంలోనే మన ఆనందపు రహస్యం దాగి ఉంది

పెరుమాళ్ళ వెంకట సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)

## తెలంగాణలో రూ.8,000 లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన పంచాయతీ కార్యదర్శి

ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతికి ఆస్కారం లేదని అధికారులు చెబుతున్నప్పటికీ, కొందరు సిబ్బంది లంచాలకు అలవాటు పడుతూనే ఉన్నారు. తాజాగా సంగారెడ్డి జిల్లాలో ఓ మహిళా పంచాయతీ కార్యదర్శి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. అధికారికంగా చేయాల్సిన పని కోసం ఆమె ఒక వ్యక్తి నుంచి డబ్బులు డిమాండ్ చేసి, తీసుకుంటున్న సమయంలో ఈ ఘటన సోమవారం వెలుగుచూసింది. సంగారెడ్డి జిల్లా, మునిపల్లి మండలం పరిధిలోని బుధేరా గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న పట్లోళ్ల నాగలక్ష్మి ఏసీబీకి పట్టుబడ్డారు. తన ఓపెన్ ప్లాట్‌కు కొత్త నంబర్ కేటాయించాలని, అదేవిధంగా వాటర్ సర్వీసింగ్ సెంటర్ షెడ్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఒక వ్యక్తి పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. అయితే, ఈ పనులు పూర్తిచేయడానికి కార్యదర్శి నాగలక్ష్మి సదరు వ్యక్తి నుంచి రూ.8,000 లంచం డిమాండ్ చేశారు. బాధితుడు ఈ విషయాన్ని ఏసీబీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో, పక్కా ప్రణాళికతో ఏసీబీ అధికారులు వల పన్నారు. ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం, కార్యదర్శి నాగలక్ష్మి ఫిర్యాదుదారు నుంచి రూ.8,000 లంచం స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు ఆమెను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

**లంచం అడిగితే ఫిర్యాదు చేయాలని సూచన** ఈ నేపథ్యంలో ఏసీబీ ప్రజలకు సూచన చేసింది. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా అధికారులు లేదా సిబ్బంది లంచం అడిగితే నిరభయంగా తమకు ఫిర్యాదు చేయాలని తెలంగాణ ఏసీబీ అధికారులు ప్రజలకు సూచించారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1064కు కాల్ చేయవచ్చని తెలిపారు. అంతేకాకుండా, వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ ద్వారా కూడా తమ ఫిర్యాదులను నమోదు చేయవచ్చని సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com